f t i /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

కరీంనగర్
మంగళవారం
28-11-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 300
పేజీలు : 8

KARIMNAGAR | HYDERABAD | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

కార్తీక మాసం, మంగళవారం, తిథి. పాడ్యమి మ.02.05 వరకు, నక్షత్రం: రోహిణి, మ:01.31 వరకు, వర్జ్యం: మ.07.14-08.51 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.44-09.29 వరకు, రాహుకాలం: మ.02.49-04.12 వరకు



2

## ఘనంగా ముగిసిన కోటి దీపోత్సవం వేడుకలు

---

# ఫాంహౌజ్ సీఎం కేసీఆర్ ఖేల్ ఖతం

హుజురాబాద్ ఉప ఎన్నికలో ట్రైలర్ చూపించాం

ఈ ఎన్నికల్లో పూర్తి సినిమా చూపిస్తాం

తెలంగాణలో ఎగిరేది బిజెపి జెండానే

బిజెపి అభ్యర్థులను గెలిపించండి.. మీకు నేను భరోసాగా ఉంటా..

కరీంనగర్ సకల జనుల విజయ సంకల్ప సభలో ప్రధాని నరేంద్ర మోడీ



**నీళ్లు, నిధులు, నియామకాలు ఎక్కడ ?**

కన్నీళ్లు, మోసాలు, నిరుద్యోగం తప్ప

రాష్ట్రం సాధించిందేంటి, చేసిందేంటి..?

డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యం : ప్రధాని నరేంద్ర మోడీ

పూర్తి వివరాలు.. 2లో

---



## దొరల తెలంగాణ కావాలా? ప్రజల తెలంగాణ కావాలా?

కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ప్రజల తెలంగాణ వస్తుంది...

అందరి జీవితాల్లో వెలుగులు నింపుతుంది...

బీఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం ఒక్కటే..

వారి మాటలు నమ్మి మోసపోకండి...

కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే నిరుపేదల రాజ్యం వస్తుంది...

భువనగిరిలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ప్రియాంక గాంధీ

వివరాలు.. 7లో

---



## రాయేదో.. రత్నమేదో చూసి ఓటేయాలి

**సంగారెడ్డి జిల్లా నాది.. ఇది నేను పుట్టిన జిల్లా**

పెన్షన్‌ను రూ.5 వేలకు పెంచుతాము

ఇందిరమ్మ రాజ్యం అంటే ఎన్‌కౌంటర్లు, ఆకలి చావులు

సంగారెడ్డికి మెట్రో వస్తే భవిష్యత్తే మారిపోతుంది

24 గంటల పాటు ఉచితంగా నీటిని అందిస్తాం : సీఎం కేసీఆర్

**సంగారెడ్డి, నవంబర్ 27 (మనం న్యూస్):** గత ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిని ఓడగొట్టినా సంగారెడ్డి మీద అలగలేదు.. ఎందుకంటే సంగారెడ్డి నాది కదా... ఇది నేను పుట్టిన జిల్లా కదా... ..మిగతా 2లో

---

## కాంగ్రెస్, కేసీఆర్‌ల మధ్య మ్యాచ్ ఫిక్సింగ్



వివరాలు.. 7లో

ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ తొలగించి బిసిలకు ఇస్తాం

బిజెపి అభ్యర్థులను గెలిపించి అవినీతి పాలనకు చరమగీతం పాడండి

మంచిర్యాల రోడ్డు షోలో అమిత్ షా

---

## మోడీ, కేసీఆర్ డ్రామాలను తిప్పి కొట్టండి

ఆ ఇద్దరు మాటల గారడీ చేసే వాళ్లే

సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్



సిపిఎం భారీ ర్యాలీతో ఎరుపెక్కిన మండల కేంద్రం

**చర్ల, నవంబర్ 27 (మనం న్యూస్) :** మోదీ, కేసీఆర్‌లు తెరవెనుక డ్రామాలను తెలంగాణ ప్రజలు తిప్పి కొట్టాలని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకారత్ ..మిగతా 2లో

---

## కేసీఆర్ చర్లపల్లి జైలుకే!

లక్ష కోట్లకు అవినీతికి పాల్పడ్డాడు..

పదివేల ఎకరాల భూమిని కబ్జా

మరిపెడ బహిరంగ సభలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి



**మరిపెడ,నవంబర్ 28 (మనం న్యూస్):** తెలంగాణ ప్రజల దశాబ్దాల కళ సోనియాగాంధీ నెరవేర్చాలని నీళ్లు, నిధులు, నియామకాల, పేరుతో తెలంగాణ ప్రజలను ముఖ్యమంత్రి దగా చేస్తున్నారని, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎడమల రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలో డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి జాటోత్ రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో వారు మాట్లాడారు. కేంద్రంలో అధికారం పోయినా పర్వాలేదని 1200 మంది తెలంగాణ అమరవీరుల త్యాగాలు, తెలంగాణ తల్లుల కడుపుకోత చూడలేక సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రంన్నీ ఇస్తే కెసిఆర్ కుటుంబం కబంధహస్తాల్లో ఉందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధించుకుంటే నిధులు, నియామకాలు, నీళ్లు, దక్కుతాయని పోరాడి సాధించుకోవడం జరిగిందన్నారు. సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ కుటుంబానికి ..మిగతా 2లో

---



## రైతులకు కన్నీరు తప్ప బోరు నీరు రాలే

దామోదర్‌రెడ్డి పాలనలో పేట ప్రజలకు మూసీ మురికి నీరు

ఇండ్ల నిర్మాణంలో తెలంగాణాను నెంబర్‌వన్ చేయడమే కేసీఆర్ పట్టుదల

పీక్కు తినటానికి ముసలి పులి మాటున నక్కలు, తోడేళ్లు

ఎన్నికల ప్రచారంలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

6

---

## లిక్కర్ కేసులో ఎవరినీ వదలం

పార్టీ, మతంతో సంబంధం లేకుండా సంక్షేమ ఫలాలు

దోచుకుంటున్న కేసీఆర్ కుటుంబం

కేంద్ర మంత్రి అనురాగ్‌సింగ్ ఠాకూర్



**సిద్దిపేట, నవంబర్ 27 (మనం ప్రతినిధి):** ఢిల్లీ లిక్కర్ కేసులో సంబంధం ఉన్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోమని, లిక్కర్ కేసు ఇంకా పూర్తి కాలేదని, లిక్కర్ కేసుతో సంబంధం ఉన్న కవితతో సహా అందరూ శిక్ష అనుభవించాల్సిందేనని కేంద్ర మంత్రి అనురాగ్‌సింగ్ ఠాకూర్ అన్నారు. ఎన్నో ఆశలతో తెలంగాణ రాష్ట్రాన్ని సకల జనులు సాధించుకుంటే నేడు కేసీఆర్ కుటుంబం ఒక్కటే ఫలాలు అనుభవిస్తుందన్నారు. కేసీఆర్ కుటుంబంలోని సభ్యులంతా ఎవరికి వారు అందినకాడికి దోచుకుంటున్నారని, ఇక ఈ దోపిడీ పాలన అంతం మరెంతో దూరంలో లేదన్నారు. అవినీతి ఊబిలో కూరుకుపోయిన తెలంగాణ రాష్ట్రంలో సర్కారు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ వాగ్దానాన్ని అమలు ..మిగతా 5లో

---

## ఒక్క అవకాశమివ్వండి

కరీంనగర్‌కు రక్షణ కవచంగా నిలుస్తా..

ఎన్నికల వేళ నమాజ్, పూజలు చేసి.. మజీద్‌లు, గుళ్ల కట్టాలు చేస్తున్నారు..

అలాంటి వాళ్లను తరిమికొట్టండి..

భూ కబ్జాదారులు కావాలా.. మీకోసం కొట్లాడే బండి సంజయ్ కావాలా? ఆలోచించండి..

సకల జనుల విజయ సంకల్ప సభలో బండి సంజయ్ కుమార్



**కరీంనగర్, నవంబర్ 27 (మనం న్యూస్) :** పేదల కోసం కష్టపడి పనిచేసిన నాలాంటోళ్లను గెలిపించక పోతే.. పేదల కోసం ఎందుకు కొట్లాడాలని నా కార్యకర్తలు ప్రశ్నిస్తే నేనేం సమాధానం చెప్పాలే.. నా భార్యపిల్లలను చంపుతామన్న భయపడకుండా ధర్మం కోసం, ప్రజల కోసం ఇన్నాళ్లు పోరాడిన.. నాకు ఓట్లేసి గెలిపించకుంటే నా భార్యాపిల్లలు ప్రశ్నిస్తే ఏమని చెప్పాలి.. కరీంనగర్ ప్రజలారా ఒక్కసారి ఆలోచించండి. రాష్ట్రంలోని అన్ని వర్గాలు మీ తీర్పు కోసం ఎదురు చూస్తున్నయ్. ఒక్క ఛాన్స్ ఇస్తే ఐదేండ్లు మీకు సేవ చేసుకుంటా... కరీంనగర్‌కు రక్షణ కవచంగా నిలుస్తా' అంటూ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కరీంనగర్‌లోని ఎస్సారార్ కళాశాల మైదానంలో జరిగిన సకల జనుల విజయ సంకల్ప సభలో ఆయన మాట్లాడుతూ తాను ఒక సామాన్య కార్యకర్తగా నమ్మిన సిద్దాంతం కోసం, కమల వికాసం కోసం ఇదే కరీంనగర్‌లో బీజేపీ కార్యక్రమాల ..మిగతా 2లో

---

## రైతుబంధు ఆపిన కాంగ్రెస్‌ను బొంద పెట్టండి

దాసరిని గెలిపిస్తే నియోజకవర్గంలో కొలనూరు, గర్రెపల్లి, పెద్దపల్లి రూరల్ మండలాలు ఏర్పాటు చేస్తాం..

మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్

7



---

రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ

## దొంగల దండు బయలుదేరింది

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



7

---

**మంచిమాట**

ఇతరులకు మేలు చేయడం
ఒక కర్తవ్యం కాదు,
అది ఒక సంతోషం.
ఎందుకంటే అది నీ
ఆరోగ్యాన్ని, ఆనందాన్ని,
అంతస్తును
పెంపొందిస్తుంది.

**శుభోదయం**

## ఘనంగా ముగిసిన కోటి దీపోత్సవం వేడుకలు..



హైదరాబాద్, నవంబర్ 27 (మనం న్యూస్): ఎన్టీవీ-భక్తి టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి దీపోత్సవం.. ప్రతీ ఏడాది లాగానే ఈ ఏడాది కూడా ఘనంగా ముగిసింది. 14 రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివనామ స్మరణలో మునిగిపోయారు. అంతేకాకుండా.. ప్రతీ రోజు ప్రత్యేక కార్యక్రమాలతో అనుదినం వివిధ ప్రత్యేకతలతో భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తాయి. ఎన్టీఆర్ స్టేడియం దీపాలకాంతులతో మెరిసిపోయింది. హైదరాబాద్లోని ఎన్టీఆర్ స్టేడియం వేదికగా జరిగిన ఈ కోటి దీపోత్సవం కార్తిక మాసం ప్రత్యేకతను భక్త కోటికి చాటిచెప్పింది. ఇదిలా ఉంటే.. 14 రోజుల పాటు జరిగిన కార్యక్రమాల్లో.. దేశంలోని సుప్రసిద్ధ క్షేత్రాల నుంచి దేవతామూర్తులను వేదికపై నెలకొల్పి కల్యాణాలు నిర్వహించారు. ప్రసిద్ధ పండితుల ప్రవచనాలు, పీఠాధిపతుల అనుగ్రహ భాషణ, అతిరథ మహారథులు అతిథులుగా వచ్చేశారు. మరోవైపు.. చివరి రోజు కోటిదీపోత్సవానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్తిక పౌర్ణమి రోజున కోటి దీపోత్సవంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. చివరలో ప్రధాని తొలి కార్తిక దీపాన్ని వెలిగించారు. ఇల కైలాసాన ఆదిదేవుడికి ప్రధాని మోదీ హారతి ఇచ్చారు. కోటిదీపోత్సవంలో చివరి రోజు విశేష కార్యక్రమాలు జరిగాయి.. కార్తిక సోమవారం సహిత పూర్ణిమ సందర్భంగా పున్నమి కాంతుల్లో శ్రీశైలం మల్లికార్జునస్వామి దర్శనం లభించింది. ఆ తర్వాత తిరుమలేశుని కల్యాణం కమనీయంగా జరిగింది. భద్రాద్రి రామచంద్రుని వైభవం.. స్వర్ణ లింగోద్భవ కాంతులు.. సప్తహారతుల వెలుగులు వంటివి భక్తులను మైమరింపజేశాయి. ముగింపు వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భక్తులతో పాటు ప్రధాని మోదీ గోవింద నామస్మరణ చేశారు.

## మోడీ, కేసీఆర్ డ్రామాలను తిప్పి కొట్టండి

(మొదటిపేజీ తరువాయి)

పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం సీపీఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య విజయాన్ని కాంక్షిస్తూ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగింది. బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా బృందా కారత్ పాల్గొన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుండి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు, గణేష్ ఆటో యూనియన్ వారు ద్విచక్ర వాహనాలు, ఆటోలతో భారీ ర్యాలీ అంబేద్కర్ సెంటర్, తాసిల్దార్ కార్యాలయం మీదుగా గాంధీ బొమ్మ సెంటర్, బస్టాండ్ సెంటర్లో సభ ప్రాంగణం వరకు నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న బృంద కారత్కు మహిళలు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఢిల్లీ నుండి తెలంగాణ రాష్ట్రం వరకు జరిగే రాజకీయాలు ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం కేసీఆర్లు ఇద్దరు మాటల గారడీ చేసే వాళ్లేనని అన్నారు. వారిద్దరిని ఓడించాలని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికల ప్రచారానికి వస్తున్న నాయకులకు పేద ప్రజల కష్టాలు కనబడటం లేదా అని ఆమె ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు ఎన్నో హామీలను గుప్పించిన కేసీఆర్ వాటిని తుంగలో తొక్కారని, మళ్లీ అధికారదాహంతో ముందుకు వస్తున్నారన్నారు. బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అనుసరిస్తున్న విధానాలను తిప్పి కొట్టి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి కారం పుల్లయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజల పక్షాన ఉండి పోరాడే పార్టీ సిపిఎం అని పోడు పట్టాలు వచ్చే విధంగా కృషి చేయడమే కాక ప్రజల ప్రతి సమస్యపై స్పందించేది సిపిఎం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ మీడియం బాబురావు, కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, కే.బ్రహ్మచారి, మండల కార్యదర్శి కారం నరేష్, మండల కమిటీ సభ్యులు మచ్చ రామారావు, పొడుపు కంటి సమ్మక్క, పామర్రు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశమివ్వండి

(మొదటిపేజీ తరువాయి)

పోస్టర్లను గోడలకు పోస్టర్లు అంటించానని, జాతీయ, రాష్ట్ర నాయకులొస్తే స్వాగతం పలకడానికి, కార్యక్రమాలు నిర్వహించేందుకు కరీంనగర్లో పార్టీ జెండాలు కట్టిన సామాన్య కార్యకర్తన్నారు. మీరు తయారు చేసిన నాయకున్ని, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్గా గెలిపిస్తే.. ఈనాడు మీ అందరి ఓట్లతో ఎంపీగా గెలిచిన వ్యక్తిని. నేను ఏనాడూ మా నాన్న పేరు చెప్పి రాజకీయాల్లోకి రాలేదు.. నమ్మిన సిద్ధాంతం కోసం, సమాజాన్ని సంఘటితం చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చి మీ ముందు నిలబడ్డా అని వ్యాఖ్యానించారు. ఏ రోజైతే మీరు ఎంపీగా గెలిపించారో నాటి నుండి నిరంతరం కొట్లాడిన. ఏనాడూ నా సంపాదన, కుటుంబం గురించి ఆలోచించలే.. డబ్బు ఆశ ఉంటే నేను మీకోసం కొట్లాడి జైలుకు పోకపోయేవాడిని నామీద ఆరోపణలు చేసిన నేతలారా.. నేను అవినీతికి పాల్పడ్డట్లు రుజువు చేస్తే నా ఆస్తి మొత్తం కరీంనగర్ అసెంబ్లీ ప్రజలకు రాసిస్తా.. ప్రమాణం చేసి చెబుతున్నా. దమ్ముంటే డాక్యుమెంట్లు తీసుకురండి అంటూ బండి సవాల్ విసిరారు. ఏరోజు నాకు కష్టమొచ్చినా ఇబ్బంది వచ్చినా నా వెనుక మోదీ ఆశీర్వాదం ఉంది.. నా భుజం తట్టి ప్రోత్సహించారన్నారు. మీకోసం ప్రాణ త్యాగానికి వెనుకాడను.. దయచేసి కరీంనగర్లో పోటీ చేస్తున్న ముగ్గురు అభ్యర్థులను బేరీజు వేయండి. వాళ్లలో ఎవరు మీ కోసం పని చేశారు? ఎవరు సొంత ప్రయోజనాల కోసం పనిచేశారు? ఎవరు భూకబ్జాలకు పాల్పడుతున్నారు. ఎవరి కష్టార్జితంతో కరీంనగర్లో ఇట్లాంటి వాతావరణం చేశారో ఆలోచించండి.. అంటూ వ్యాఖ్యానించారు. కరీంనగర్లో పోటీ చేసే కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులు ఎన్నికల సమయంలో టోపీ పెట్టుకుని నమాజ్ చేస్తారు. ఎన్నికల తరువాత మసీదు జాగాలను కబ్జా చేస్తారు..ఎన్నికల ముందు గుడికిపోయి దండం పెడతారు.. ఎన్నికలయ్యాక గుడి స్థలాలను మింగేస్తారు.. పేదల ఇండ్లను కూల్చివేస్తారు. అంటూ తీవ్రంగా విమర్శించారు.

### ఫాంహౌజ్ సీఎం కేసీఆర్

# ఖేల్ ఖతం



కరీంనగర్, నవంబర్ 27 (మనం బ్యూరో): ఈ ఎన్నికల అనంతరం ఫాం హౌస్ సీఎం కేసీఆర్ ఖేల్ ఖతం కానుంది.. తెలంగాణలో బిఆర్ఎస్ నావ మునిగిపోనుంది.. డిసెంబర్ 3న వారి కరెంటు కట్ అవడం ఖాయం.. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో కెసిఆర్ కేవలం ట్రైలర్ మాత్రమే చూశాడు.. ఈ ఎన్నికల్లో పూర్తి సినిమా చూపిస్తాం... అవినీతి, అక్రమాల కుటుంబ పాలన నుంచి తెలంగాణను రక్షించేందుకు బిజెపి అభ్యర్థులను గెలిపించండి.. మీకు నేను భరోసాగా ఉంటా.. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో మీకు తోడుగా నేడు నడుస్తా.. అంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. సోమవారం కరీంనగర్లో నిర్వహించిన బిజెపి విజయ సంకల్ప సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 'నా తెలంగాణ కుటుంబ సభ్యులందరికీ శుభాభినందనలు..' శాతవాహన, కాకతీయులు, మౌర్యుల కర్మభూమి అయిన ఈ గడ్డకు నమస్కారాలంటూ తెలుగులో ప్రసంగం ప్రారంభించి మోదీ... వేములవాడ రాజన్నను స్మరించుకున్నారు. సంజయ్ సూపర్ ఫాస్ట్.. మీరు కూడా సంజయ్ సూపర్ ఫాస్ట్ను అందుకోవాలంటూ సభలో పాల్గొన్న కరీంనగర్ ప్రజలకు సూచించారు. అనంతరం సభనుద్దేశించి మాట్లాడుతూ.. పదేళ్ల కెసిఆర్ పాలనలో ఎక్కడ చూసినా అవినీతి, అక్రమాలే కనిపిస్తున్నాయన్నారు. సాగునీటి పేరుతో పెద్దఎత్తున అవినీతికి పాల్పడ్డారని, కాళేశ్వరం అవినీతి గురించి తెలంగాణనే కాదు, యావత్ దేశానికి తెలుసన్నారు. అవినీతికి పాల్పడిన బీఆర్ఎస్కు తగిన శిక్ష పడాలా.. వద్దా..? అని ప్రజలను అడిగారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి కుంభకోణాల కాంగ్రెస్, తెలంగాణ వచ్చిన నాటి నుంచి అక్రమాల బిఆర్ఎస్ పాలనల పట్ల ప్రజలు విసిగెత్తిపోయారన్నారు. తెలంగాణలో పరివర్తన కనిపిస్తోందని, ఇక్కడ మార్పు నిశ్చయమని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ను పరుగెత్తిస్తారు.. కాంగ్రెస్ను అడ్డుకుంటారని మోడీ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్లు ప్రజలను మోసం చేసే ఏ ఒక్క అవకాశాన్ని వదిలిపెట్టవన్నారు. కాంగ్రెస్ సభ్యులకు గ్యారెంటీ లేదని, వాళ్లు ఎప్పుడైనా బీఆర్ఎస్లో చేరుతారని, కాంగ్రెస్కు ఓటు వేయడం అంటే మళ్లీ కేసీఆర్ను గద్దె ఎక్కించడమేనన్నారు. మొదటిసారి తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు కానుందని, బిసి వర్గం నుంచే ముఖ్యమంత్రి ఉంటారని మోడీ పునరుద్ఘాటించారు. తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పడాల్సిన ఆవశ్యకత ఉందని, బిఆర్ఎస్ పాలనలో కొనసాగిన అవినీతి, అక్రమాలను రూపుమాపి రాష్ట్రాన్ని సంపూర్ణ అభివృద్ధి వైపు నడిపించే సత్తా బిజెపికి మాత్రమే ఉందని ప్రజలు విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. కేసీఆర్కు మూఢనమ్మకాలు ఎక్కువ ని, మోదీని ఎదుర్కుంటే నీ సంపద మొత్తం పోతుందని ఎవరో చెప్పారని, అందుకే తనకు ఎదురుపడడం లేదని మోదీ ఎద్దేవా చేశారు. ఇలాంటి మూఢనమ్మకాలున్న వ్యక్తి తెలంగాణ లాంటి ఆధునిక సమాజం ఉన్న రాష్ట్రానికి అవసరమా..? అని ప్రశ్నించారు.

బిజెపి ప్రభుత్వం వచ్చాక లిక్కర్ స్కాం దర్యాప్తు వేగవంతమవుతుంది.. కేసీఆర్కు చెమటలు పట్టిస్తుంది.. బిజెపి మాత్రమే బిఆర్ఎస్కు బుద్ధి చెప్తుంది.. వాళ్లు దోచుకున్న సొమ్ము కక్కిస్తుందని పేర్కొన్నారు. పొరబాటున కానీ కాంగ్రెస్ వస్తే.. వాళ్లకు తెలంగాణ ఏటీఎం అవుతుందన్నారు. తెలంగాణ అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉంది.. మౌలిక వసతులు అభివృద్ధి చేస్తుంది.. ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తుంది.. రైతుల సమస్యలు పరిష్కరిస్తుంది.. మహిళలకు సులభతర జీవనం అందిస్తుంది.. బీసీ వ్యక్తిని సీఎం చేస్తుంది.. మాదిగలకు న్యాయం చేస్తుంది.. అంటూ హామీల వర్షం కురిపించారు.

## నీళ్లు, నిధులు, నియామకాలు ఎక్కడ?

మహబూబాబాద్, నవంబర్ 27 (మనం ప్రతినిధి): కన్నీళ్లు, మోసాలు, నిరుద్యోగం తప్ప తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ పదేళ్ళలో సాధించింది ఏమీ లేదని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో హుస్సేన్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సకల జనుల విజయ సంకల్ప సభలో ప్రధాని మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడితే నీళ్లు, నిధులు, నియామకాలు అన్నారు. దళితుడే ముఖ్యమంత్రి అన్నారు. దళితుడిని కనీసం దగ్గరకు రానివ్వకుండా పాలిస్తుంటే ప్రశ్నించే వారు లేరనే అహంకారంతో దళితులను మోసం చేస్తూ దళిత బంధు పేరుతో మరోమారు మోసం చేశారని మోడీ అన్నారు. ఉద్యోగాలు తెలంగాణను ఇకపై ఏలేది బీజేపీ ప్రభుత్వమేనని తెలంగాణలో పర్యటించిన మూడు రోజుల్లో ప్రజల కోరిక కనిపించింది. ప్రజలంతా దోపిడీని అంతమందించాలని బీజేపీ రాష్ట్రాన్ని చూడలని కోరుకుంటున్నారని, దుష్ప్రచారాలతో బీఆర్ఎస్,కాంగ్రెస్ బీజేపీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని, అన్నారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం వస్తుందని సామాజిక న్యాయం అన్నారు.పెట్రోల్, డీజిల్ గ్యాస్ రేట్లపై రాష్ట్ర ప్రభుత్వం దోపిడీ చేసిందని ఈ లెక్కలతో బీఆర్ఎస్ నాయకులకు జైలుపాలు తప్పదని మోడీ అన్నారు. ఫామ్ హౌస్ ముఖ్యమంత్రి తెలంగాణకు అవసరమా



అని ఈ నెల 30న కేసీఆర్ ఓటమి పాలవుతారని అన్నారు. కేసీఆర్ అవినీతిపై ప్రజలకు బీజేపీ స్వేచ్ఛ నిస్తుందని బీఆర్ఎస్ స్కామ్ లు అన్నీ బయటపెడతామని రాష్ట్రం కోల్పోయిన అభివృద్ధిని తెచ్చుకోవాలంటే బీజేపీకి అవకాశం ఇవ్వాలని కోరారు. హుసేన్ నాయక్ మాట్లాడుతూ... కబ్జా కోరు పేదల మృత్యువు, కావాలా అనునిత్యం ప్రజలలో ఉంటూ ప్రజాసమస్యలపై నిత్యం పోరాడే హుస్సేన్ నాయక్ కావాలా అని గలమేత్తారు. గడప గడపకు ఆశీర్వాద యాత్ర పేరుతో ప్రతీ ఇంటి సమస్య తెలిసిన వ్యక్తికి ఓటు వేస్తే అతి తక్కువ సమయంలో మీ ఎమ్మెల్యేతో మీ సమస్యలు పరిష్కారం అవుతాయని అందుకు మీ అమూల్యమైన ఓటును పువ్వు గుర్తుపై వేసి హుసేన్ నాయక్ని గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గరికపాటి మారుతినేని ధర్మారావు యాప సీతయ్య శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థులు భూక్య సంగీత జాతర నాయక్ కుంజ ధర్మానాయక్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# కేసీఆర్ చర్లపల్లి జైలుకే!

(మొదటిపేజీ తరువాయి)

ప్రయోజనం జరిగిందన్నారు. నిధులు వారికే దక్కాయి, నియామకాల ఊసే లేదు, నీళ్లు వారి పంట పొలాలకు దక్కాయని ఆరోపించారు. పదేళ్లుగా ఉద్యోగ నియామకాలు లేకపోవడంతో విద్యావంతులైన నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నార న్నారు. దీనికి నైతిక బాధ్యత కెసిఆర్ కుటుంబం వహించాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ అని చెప్పిన కేసీఆర్ ఎక్కడ ఇచ్చారో చూపాలన్నారు. 100 తప్పులు జరిగాయి. ఇక శిశుపాలునికి పట్టిన గతి పడుతుందని వారన్నారు. రాష్ట్రంలో 30లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని, వారికి ఉద్యోగాలు లేక రోడ్డున పడ్డారని తెలిపారు. మరోసారి టిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇస్తే మీ బిడ్డలకు ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉండదని వారంతా అడవిలోకి వెళ్లి తుపాకులు పట్టి నాయకులపై దండిస్తే పరిస్థితి దాపరిస్తుందని వారన్నారు. 1200 మంది యువకులు ప్రాణ త్యాగాలు చేస్తే భోగభాగ్యాలు అనుభవిస్తున్నది కేసీఆర్ కుటుంబం అని ఆరోపించారు. ప్రజలకు సేవ చేయాల్సిన ముఖ్యమంత్రి సచివాలయానికి రాకుండానే ఫామ్ హౌస్లో ఉంటూ ఎందుకు జీవితం గడుపుతున్నారని అన్నారు. ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే కాకుండా దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో కేసీఆర్ నమ్ముకున్నది మద్యం మత్తు డబ్బు పంపిణీ నమ్ముకున్నారని, ఇలాంటి మత్తులో ప్రజలు మునగ వద్దని, గడిల దొరల పాలనను బొంద పెట్టాలన్నారు. యువ వికాస్ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయల బ్యాంకు గ్యారంటీ కార్డు ఇవ్వడం, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పించడం, వృద్ధులకు, ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు, చేనేత కార్మికులకు, గీత కార్మికులకు, వికలాంగులకు 4000 రూపాయల పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ఎన్నికల్లో దోపిడి ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రజా ప్రభుత్వం కోసం కాంగ్రెస్ని గెలిపించాలని వారు కోరారు.



మరిపెడ మండలాన్ని రెవెన్యూ డివిజన్గా చేస్తామని హామీ ఇచ్చారు. కౌలు రైతులకు రైతుబంధు వర్తించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అన్నీ ఉన్న అల్లుని నోట్లో శని అన్నట్లు బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కుంటుపడిందం న్నారు .రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించే బాధ్యత నా దన్నారు. ఈ బహిరంగ సభలో మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీ బలరాం నాయక్, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బానోతు రాదా, యుగంధర్ రెడ్డి మెరుగు సత్యనారాయణ, విజయ మోహన్ రెడ్డి, గొడుగు శ్రీనివాస్, భరత్చందర్ రెడ్డి, నెహ్రూనాయక్ ,విజయ సారథి, ఎన్. సుధాకర్ రెడ్డి పి.రఘువీరారెడ్డి, కాలం రవీందర్ రెడ్డి, అంబరీష, తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



## రాయేదో.. రత్నమేదో చూసి ఓటేయాలి

(మొదటిపేజీ తరువాయి)

అని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. సంగారెడ్డిలో నేను తిరగని గల్లీ లేదు.. నాల్సాబ్ గడ్డ నుండి మొదలుకొంటే ప్రతి గల్లీలో నేను పాదయాత్ర చేశారు. ప్రజల అవసరాలు తీర్చడానికి ఇక్కడ మొత్తం పాదయాత్ర చేశాను.. మీ మధ్యలోనే తిరిగేది.. అలా అనేక కార్యక్రమాలు చేశాను అని కేసీఆర్ గుర్తు చేశారు. ఎన్నికల తర్వాత పెన్షన్ను రూ.5 వేలకు పెంచుతామన్నారు. సంగారెడ్డి ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడిన సీఎం కేసీఆర్ ఎన్నికలు రాగానే ఆగమాగం కావొద్దన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థితోపాటు ఆయన వెనకున్న పార్టీని చూసి ఓటేయాలన్నారు. రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే ఓటును వివేకంతో వేయాలని పిలుపునిచ్చారు. రాయేదో, రత్నమేదో చూసి ఓటేయాలన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల దగ్గర ఉన్న ఒకే ఒక ఆయుధం ఓటు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ ప్రజల కోసం అన్నారు. 15 సంవత్సరాలు తెలంగాణ కోసం పోరాడి సాధించుకున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ 50 సంవత్సరాల పాలనలో ప్రజలు చాలా బాధపడ్డారన్నారు. కాంగ్రెస్ పాలనలో రూ.200 పెన్షన్ ఉంటే ఇప్పుడు రూ.2 వేల పెన్షన్ అందిస్తున్నామన్నారు. రాష్ట్ర సంపద పెరిగిన కొద్దీ పెన్షన్ పెంచుకుంటూ పోయామన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే 24గంటల పాటు ఉచితంగా నీటిని అందిస్తామన్నారు. సంగారెడ్డిలో ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే నాడు కాంగ్రెస్కు అమ్ముడుపోయాడన్నారు. ధరణిని తీసేసి బంగాళాఖాతంలో వేస్తామని కాంగ్రెస్ నేతలు అంటున్నారని, వారినే బంగాళాఖాతంలో కలపాలన్నారు. ఇందిరమ్మ రాజ్యమే సక్కగా ఉంటే ఎన్టిఆర్ పార్టీ ఎందుకు పెట్టాల్సి వచ్చిందో ఆలోచించాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎన్కౌంటర్లు, ఆకలి చావులు అన్నారు. సంగారెడ్డికి మెట్రో వస్తే భవిష్యత్తే మారిపోతుందన్నారు. సంగారెడ్డికి మరిన్ని కాలేజీలు తీసుకువస్తామన్నారు. కావున ప్రజలంతా ఈసారి బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు.

## మోడీ యుగ పురుషుడు, మరో గాంధీ: ధన్కర్



న్యూఢిల్లీ, నవంబర్ 27 : జాతిపిత మహాత్మా గాంధీకి, ప్రధాని మోడీకి పలు సారూప్యాలు ఉన్నాయని ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్కర్ పేర్కొన్నారు. గాంధీజీ మహాపురుషుడు అయితే, మోదీజీ యుగపురుషుడు అని ఇక్కడ జరిగిన జైనుల ఆధ్యాత్మిక కార్యక్రమంలో వీరికి పోలికలు తెలిపారు. మహాత్మా గాంధీ దేశాన్ని బ్రిటిష్ వారి దాస్యం నుంచి గట్టెక్కించారు. కాగా ప్రధాని మోడీ దేశాన్ని ఆర్థిక ప్రగతి పథంలోకి మళ్లించారని కొనియాడారు. ఉప రాష్ట్రపతి హోదాలో ధన్కర్ ఈ విధంగా మాట్లాడటం అనుచితం అని కాంగ్రెస్ స్పందించింది. గాంధీజితో మోడీని పోల్చడం సిగ్గుచేటు అని పార్టీ విమర్శించింది.



## నేడు ప్రధాని అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గ సమావేశం

న్యూఢిల్లీ, నవంబర్ 27 : నేడు (మంగళవారం) ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. న్యూఢిల్లీలోని తన నివాసంలో సమావేశం జరుగుతుందని వర్గాలు తెలిపాయి. సాయంత్రం 6 గంటలకు జరగనున్న.. మంత్రి మండలి సమావేశానికి ప్రధాని మోదీ అధ్యక్షత వహిస్తారు. ఆ తర్వాత రాత్రి 8 గంటలకు యూనియన్ కౌన్సిల్ సమావేశం కానుంది. ఈ రెండు కీలక సమావేశాలు ప్రధానమంత్రి 7, లోక్ కళ్యాణ్ మార్గ్ నివాసంలో జరగనున్నాయి. అయితే సమావేశంలో దేనిపై చర్చిస్తారనేది తెలియరాలేదు. ఈ సమావేశంలో 2024 లోక్సభ ఎన్నికలకు ముందు కేంద్రం ఏదైనా పెద్ద ఎత్తుగడను ప్లాన్ చేస్తుందా అనే ఊహాగానాలకు దారితీసింది. ఇదిలా ఉంటే.. ముఖ్యంగా ఐదు రాష్ట్రాల (రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, తెలంగాణ, మిజోరాం) అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడే కొద్ది రోజుల ముందు కేబినెట్ మంత్రులు ప్రధానిని కలవనున్నారు. ఇదిలా ఉంటే.. డిసెంబర్ 4న ప్రారంభమయ్యే పార్లమెంట్ శీతాకాల సమావేశాల గురించి చర్చించనున్నారు. కాగా.. డిసెంబర్ 2న అఖిలపక్ష సమావేశం జరగనుంది. ఇంతకుముందు.. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల మధ్య న్యూఢిల్లీలోని పార్లమెంట్ అనెక్స్ హాల్లో సెప్టెంబర్ 18న చివరి కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. సెప్టెంబర్ 18న ప్రారంభమైన పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు సెప్టెంబర్ 22 వరకు కొనసాగాయి. పార్లమెంటు కార్యకలాపాలను కొత్త భవనానికి తరలించడానికి రెండ్రోజుల ముందు కేబినెట్ సమావేశం జరిగింది.

### తెలంగాణలో కేసీఆర్ మాయ మాటలకు

## కాలం చెల్లిపోయింది



న్యూఢిల్లీ, నవంబర్ 27 : నవంబర్ 30న జరుగునున్న ఎన్నికల్లో తెలంగాణ ప్రజల భవిష్యత్తు నిర్వహించబడుతుందని మాజీ కేంద్ర మంత్రి జైరాం రమేష్ అన్నారు. 9 సంవత్సరాల క్రితం సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించారు. కేవలం ప్రకటించడమే మాత్రమే కాదు తెలంగాణ అభివృద్ధి చేసే బాధ్యతను కూడా కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో హైదరాబాదును రాజధానిగా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. హైదరాబాద్ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేస్తామని పుకార్లు వచ్చినప్పటికీ ఏకైక రాజధాని ప్రకటించామన్నారు. 9 ఏళ్ల బీఆర్ఎస్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలయిందని తెలిపారు. తెలంగాణాలో బీఆర్ఎస్ పార్టీ.. ప్రజలకు మాయమాటలను చెబుతూ రాష్ట్రాన్ని అప్పుల కుంపటిలోకి నెట్టేసిందని ఆరోపించారు. తెలంగాణలో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ స్కీంలను ప్రకటించింది.. 6 గ్యారంటీ స్కీంలు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ రూపొందించిందని పేర్కొన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి పథకాన్ని ఇప్పటివరకు అమలు చేశామని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల హామీలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీమ్ లతో పాటు.. మేనిఫెస్టోను సైతం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ స్కీమ్ లతో పాటు మేనిఫెస్టో అన్ని పథకాల అమలుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని జైరాం రమేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అప్పులను కట్టడి చేస్తే ఆరు గ్యారంటీ స్కీంలతో పాటు మరిన్ని స్కీములను ప్రజలకు అందించే వెసులుబాటు ఉందని జైరాం రమేష్ అన్నారు. తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుంపటిగా మార్చిన కేసీఆర్ దేశంలోనే పర్క్యాప్ట ఆదాయంలో నెంబర్ వన్ అని మాయమాటలు చెబుతున్నారని మండిపడ్డారు.

## ప్రణవ్ గెలుపు తథ్యం..

- రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..



వీణవంక, నవంబర్27(మనంన్యూస్): హుజురాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ గెలుపు తథ్యమని, రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మండలంలోని దేశాయిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్ల కొండల్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంతో ప్రజలు విసిగిపోయారని,రాష్ట్రంలో నిరుద్యోగులు ఎక్కువగా ఉన్నారని, ప్రజలపైన పెను ఆర్థికభారములు మోపారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి నోటిఫికేషన్లు, ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందనిఅన్నారు. హుజురాబాద్ నియోజకవరంలోని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని వొడితల ప్రణవ్ గెలు పు తథ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలుపాల్గొ న్నారు.

## కేంద్ర సాయుధ బలగాలతో ఎక్లాస్‌పూర్‌లో ఫ్లాగ్ మార్చ్



మంథని, నవంబర్27,(మనం న్యూస్) : రామగుండం పోలీస్ కమిషనరేట్,మంథని పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఎక్లాస్పూర్ లో సోమవారం మంథని సీఐ జి. సతీష్ ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈనెల 30వ తారీఖున తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఫ్రీ ఇన్సిడెంట్ ఆఫ్ ఎలక్షన్స్ గా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు.ఎవరు కూడా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా,శాంతి భద్రతలను కాపాడుతూ శాంతియుత వాతావరణంలో ఎలక్షన్స్ సజావుగా జరిగే విధంగా ప్రతి ఒక్కరు తోడ్పడాలని తెలిపారు.ఈ ఫ్లాగ్ మార్చ్ లో మంథని సిఐ జి.సతీష్, ఎస్ఐలు కటికే రవి ప్రసాద్,ఏ.మధుసూదన్ రావు,కిరణ్,రాణి,బందోబస్త్,కేంద్ర సాయుధ బలగాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి హామీ ఇచ్చిన పుట్ట మధును గెలిపించాలి

- తెలంగాణ యూనివర్సిటి పరిశోధక విద్యార్థుల బృందం అధ్యక్షులు చాదల్ లక్ష్మీనారాయణ



మంథని,నవంబర్27,(మనం న్యూస్) : మంథని పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో తెలంగాణ యూనివర్సిటి పరిశోధక విద్యార్థుల బృందం అధ్యక్షులు చాదల్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ..శాసనసభ ఎన్నికల్లో మంథని నియోజకవర్గ అభివృద్ధి కోసం పుట్ట మధు తన సొంత ఎన్నికల ప్రణాళికలో యువతకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చినందున ఎన్నికల్లో ఆయనను గెలిపించాలని యువతను కోరారు. మంథని నియోజకవర్గానికి చెందిన విద్యార్థులు,నిరుద్యోగులు శిక్షణ కోసం హైదరాబాదుకు వెళ్లిన వారికి తగు వసతి సౌకర్యం కల్పిస్తామని మంథని నియోజకవర్గంలో ఉన్న వనరులను ఉపయోగించి యువతకు పరోక్షంగా ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చిన మధుకర్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. నియోజకవర్గంలో టూరిజం అభివృద్ధితో వందలాది మంది యువతకు ఉపాధి కల్పన జరిగే అవకాశం ఉందనీ ఆయన అన్నారు.రాష్ట్రంలోని ఎక్కడలేని విధంగా పుట్ట మధుకర్ విద్యార్థులకు కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేసి పేద విద్యార్థుల ఆకలి తీర్చాడని ఆయన అన్నారు.మారుమూల ప్రాంత గ్రామాలకు రోడ్లు వంతెనలు ఏర్పాటు చేసి రవాణా మార్గం సుగమం చేశారని అన్నారు.అలాంటి వ్యక్తిని ఎన్నికల్లో గెలిపిస్తే మంథని నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆయన తెలిపారు.ఒకప్పుడు మంథని కళాశాలలో,స్కూల్ ల్లు,షాపింగ్ కాంప్లెక్స్ లో పందులు సంచరించేవని అలాంటి పరిస్థితి లేకుండా పదహారి గోడతో పాటు షాపింగ్ కాంప్లెక్స్ ను సుందరంగా తీర్చిదిద్దాడని ఆయన పేర్కొన్నారు.అలాంటి వ్యక్తి ఎన్నికల్లో ఓడిపోతే మంథని అభివృద్ధి విషయంలో మంథని కి అన్యాయం జరుగుతుందన్నారు.వాస్తవాలను గుర్తించి నిరుద్యోగ యువత,విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం పుట్ట మధును గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.విదేశాల్లో చదువుకోవడానికి వెళ్లేందుకు విద్యార్థులకు తన వంతు సహాయం అందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.ఈ సమావేశంలో నరేష్, సంపత్,ప్రశాంత్,ఆకాష్,రాహుల్,తదితరులు,పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం



కోరుట్ల,నవంబర్27(మనం న్యూస్) : కోరుట్ల పట్టణంలోని అభినవ శబరిమల వెలుగొందుతున్న అయ్యప్ప ఆలయంలో సోమవారం కార్తిక పౌర్ణమి సందర్భంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పాలెపు రాము శర్మ వైదిక నిర్వహించి తీర్థ ప్రసాద వితరణ చేశారు. కార్తిక పౌర్ణమి పుర స్కరించుకుని అయ్యప్ప ఆలయంలో సుమారు 150 మంది స్వా ములు అయ్యప్ప దీక్షను స్వీకరించినట్లు ఆలయ గౌరవాధ్యక్షులు చిదురాల నారాయణ గురుస్వామి తెలిపారు. ఆలయంలో కార్తిక పౌర్ణమి నుండి జనవరి 14 సంక్రాంతి వరకు ప్రత్యేక పూజలు జరుగుతాయని, డిసెంబర్ 6వ తేదిన ఆరట్టు 18వ తేదిన సుబ్రహ్మణ్య షష్టి, 27వ తేదిన అయ్యప్ప జాతర, జనవరి 1న లక్ష పుష్పార్చన, జనవరి 14న మకర విలక్కు వేడుకలు నిర్వహిస్తామని గురుస్వామి చిద్రాల నారాయణ పేర్కొన్నారు.

# 'గుర్తు' గుర్తుంచుకో

- కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీల నాటి, నేటి గుర్తులు
- నేటి తరానికి తెలియవలసిన చరిత్ర

CPI

మంచిర్యాల, నవంబర్ 27 (మనం న్యూస్) :ఎన్నికలు అనగానే వాటి గుర్తులు కావాలి. రాజకీయ పార్టీలకు ఎన్నికల గుర్తు ప్రాణంలాంటిది. తమ గుర్తింపు అంతా ఆ గుర్తులోనే ఉంటుందని భావిస్తుంటాయి. అందుకే, ఓటర్ల మదిలో నిలిచిపోయే ఎన్నికల గుర్తు కోసం ప్రయత్నిస్తుంటాయి. కాంగ్రెస్ పార్టీకి కూడా అత్యంత నాటకీయంగా హస్తం గుర్తు వచ్చింది. ఎన్నికల్లో నిలబడ్డ రాజకీయపార్టీలు కూడా ప్రచా రంలో గుర్తు గుర్తుంచుకో అని ఎన్నికల సందర్భంగా ప్రచారం చేస్తుంటాయి. దేశంలో మొదటిసారి జరిగిన ఎన్నికల నుంచి కాంగ్రెస్ పార్టీ నాటి,నేటి చరిత్రలో ఉన్న గుర్తులో మార్పులు జరిగాయి సుదీర్ఘ చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నో సార్లు చీలిపోయింది. మరెన్నో పార్టీలు అందులో కలిసిపోయాయి. అయితే, కొన్ని చీలికలు మాత్రం ఆ పార్టీ చరిత్రనే మార్చేశాయి. 1952 నుంచి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు కాడెడ్లు గుర్తుతో 1969 వరకు పోటీ చేసారు.ఆ తర్వాత ఆవు దూడ గుర్తుపై 1971 నుంచి 1977 వరకు పోటీ చేశారు . అయితే 1978లో వచ్చిన చీలికను తీసుకుంటే ఇందిరా గాంధీ దేశంలో అత్యయిక పరిస్థితి విధించిన తరువాత 1977లో జరిగిన లోక్సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ దారుణంగా ఓడిపోయింది. ఇందిర గాంధీ కూడా రాయబరేలీలో జనతా కూటమి అభ్యర్థి రాజ్ నారాయణ్ చేతిలో ఓటమిపాలయ్యారు. అప్పుడు దేశంలో జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటయింది. ఆ ఓటమి తరువాత కాంగ్రెస్ పార్టీ మళ్ళీ చీలి పోయింది. 1977లో కాంగ్రెస్ అధ్యక్షుడిగా బ్రహ్మానందరెడ్డి గెలిచారు. ఆ క్రమంలో ఇందిరాగాంధీతో విభేదాలు తలెత్తాయి. ఇందిరాగాంధీ తన వర్గంతో కలిసి సొంత కుంపటి పెట్టుకున్నారు. ఇందిర గాంధీ కాంగ్రెస్(ఐ) అనే పార్టీని స్థాపించారు. ఆ సమయంలో కాంగ్రెస్ ఎంపీల్లో ఆమెకు పూర్తి మద్దతు లభించకపోడంతో అప్పటి పార్టీ గుర్తయిన 'ఆవు - దూడ' గుర్తును వదులుకోవలసి వచ్చింది. కాంగ్రెస్(ఐ)కి కొత్త గుర్తు ఎంచుకోమని ఎలక్షన్ కమిషన్ సూచించి మూడు ఆప్షన్లుగా ఏనుగు, సైకిల్, హస్తం గుర్తులను సూచించింది. వీటిలో హస్తం గుర్తును ఎంచుకొని 1977 నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తుంది. దేశంలో జరిగిన మొదటి ఎన్నికల సమయంలో కమ్యూనిస్ట్ పార్టీలపై నిర్భంధం ఉండేది. ఈ నేపథ్యంలో పిడిఎఫ్ పేరుతో ఎన్నికల్లో కమ్యూనిస్ట్ లు పోటీచేశారు. ఆ ఎన్నికల్లో వీరికి ఇండిపెండెంట్‌లకు ఇచ్చే హస్తం గుర్తును కేటాయించారు. ఆ తర్వాత ఉభయ కమ్యూనిస్ట్ పార్టీలైన కమ్యూనిస్ట్ పార్టీ అఫ్ ఇండియా (సిపిఐ)కి కంకి కొడవలి, కమ్యూనిస్ట్ పార్టీ మార్కిస్ట్ (సిపిఎం)కు సుత్తి కొడవలి -నక్షత్రం గుర్తులు వచ్చాయి. ఈ గుర్తులతోనే ఇప్పటికీ ఉభయ కమ్యూనిస్ట్ పార్టీలు పోటీ చేస్తున్నాయి. జాతీయస్థాయి రాజకీయపార్టీలలో ఒకటి భారతీయ జనతాపార్టీ కూడా. 1980లో ప్రారంభించిన ఈ పార్టీ దేశములోని హిందూ అధికసంఖ్యాక వర్గ మత సాంఘిక, సాంస్కృతిక విలువల పరిరక్షణను ధ్యేయంగా చెప్పుకుంటుంది. భారతీయ జనతా పార్టీ గుర్తు కమలం పువ్వు. వాస్తవానికి ఆ పువ్వు పేరు బ్రహ్మ కమలం

## నిజాలేమిటి అబద్దాలేమిటని ప్రజలు చర్చించుకోవాలే

- నా సేవలు చేసిన అభివృద్ధి మీ కళ్ల ముందే కనిపిస్తుంది
- బీఆర్ఎస్ సర్కార్‌లోనే గొప్ప పథకాలు అమలవుతున్నయ్
- ఆదరించి ఆశీర్వదిస్తే ఐదేండ్లు సేవకుడిగా పని చేస్తా
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్





మంథని,నవంబర్27,(మనం న్యూస్) : మంథని నియోజకవర్గంలో అనేక ఏండ్లు పరిపాలన చేసిన ఒక్క కుటుంబం ఎదిగినోళ్లను ఎదిగినట్లు ఖతం చేసేందుకు చూస్తున్నారని,రాజకీయంగా ఎవరిని ఎదగకుండా అణిచి వేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు.అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బాగంగా సోమవారం మంథని మండలం గుంజపడుగు,నాగారం,ఆరెంద గ్రామాల్లో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు ఎమ్మెల్యే అభ్యర్థికి బ్రహ్మరథం పట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అనేక ఏండ్ల కాంగ్రెస్ ప్రభుత్వహాయంలో ఈ ప్రాంత ప్రజలు గోస పడ్డారని ఆయన గుర్తు చేశారు. అభివృద్ధి,సంక్షేమాన్ని పట్టించుకోకుండా కేవలం పదవులు కోసమే ఆరాటపడ్డారని ఆయన విమర్శించారు.గత ఎన్నికల్లో ప్రజలు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రస్తుత కాంగ్రెస్ అభ్యర్థి పని కోసం పోతే మా ప్రభుత్వం లేదని మాట దాటేశాడని,మళ్లీ ఓట్లు వేస్తే ఏం పనిచేస్తాడని ప్రజలు ఆలోచన చేయాలన్నారు.తాను మీ ఆశీర్వాదంతో మీ కళ్ల ముందే ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్‌గా ఎదిగితే అనేక కుట్రలు, అబద్దాలు చెప్పి ప్రజలకు దూరం చేశారని, మళ్లీ ఈనాడు అబద్దాలు, అసత్య ప్రచారాలు,అబండాలు వేస్తున్నారని తెలిపారు. చైతన్యవంతులైన ప్రజలు ఏవీ నిజాలు, ఏవి అబద్దాలని చర్చించాల్సిన అవసరం ఉందన్నారు.గత 15ఏండ్లుగా తనను అవినీతి పరుడని ఆరోపణలు చేస్తూ ఇబ్బందులకు గురి చేశారని, వాళ్లు ఆరోపించిన ఒక్కటి కూడా నిరూపించలేకపోయారని ఆయన అన్నారు.కేవలం రాజకీయ లబ్ది కోసం ప్రజలను తప్పుతోవ పట్టించేలా అబద్దపు ప్రచారాలు చేస్తున్నారని ఆయన వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎదుగుదలకు అడ్డుగా ఉన్నానని తన అడ్డు తొలగించుకుంటే ఇక ఎదురుండదని అనేక కుట్రలు చేస్తున్నారని ఆయన అన్నారు.ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ తుపాకులు పట్టుకుని అడవిబాట పట్టినోళ్లు అందరూ ఒక్కటై తనను అంతం చేయాలని కుట్రలు చేస్తున్నారని ఆయన అన్నారు.నాలుగేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అనేక అభివృద్ధిపనులు,ఎంతో మంది బీదోళ్లను సేవలు అందించానన్నారు.ఈనాటి వరకు మీ కళ్ల ముందే తాను చేసిన అభివృద్ధి,సేవలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు.ఈనాడు నన్ను కాపాడుకుంటే రేపటి తరాల భవిష్యత్ బాగుంటుందని,తన తర్వాత ఎవరైనా రాజకీయంగా ఎదిగేఅవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఓ ప్రజాప్రతినిధి ఏకంగా తనను బెదిరింపులకు గురి చేసిన రికార్డులు ఉన్నాయని మీడియా ముందు చెప్పి కాంగ్రెస పార్టీలో చేరి ఐదు రోజులైనా ఒక్క రికార్డును బయటపెట్టలేదన్నారు.తాను ఏనాడు తప్పు చేయలేదని, ఎవరిని బెదిరింపులకు గురి చేయలేదని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు,అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు.మళ్లీ సీఎం కేసీఆర్ అధికారంలోకి రాగానే అనేక సంక్షేమ పథకాల అమలుకు రూపకల్పన చేయడం జరిగిందని రైతుబీమా తరహాలో కేసీఆర్ బీమా ప్రతి కుటుంబానికి భరోసా ఇస్తుందన్నారు.ప్రతి గృహిణి ఇంటి అవసరాల కోసం సౌబాగ్యలక్ష్మిపేరిట నెలకు మూడువేలు ఇవ్వడం జరుగుతుందని, అంతేకాకుండా రైతుబంధు పెట్టుబడిసాయం, పించన్‌ల పెంపు, నాలుగు వందలకే గ్యాస్ సిలిండర్ ఇలా అనేక సంక్షేమపథకాలు అమలు చేస్తామన్నారు.ఈ ప్రభుత్వ పథకాలతో పాటు తాను సొంతంగా కొన్ని పథకాలు అమలు చేస్తానని, గతంలో చేసినట్లుగానే పేదింటి ఆడ బిడ్డలకు సామూహిక వివాహాలు, పేద విద్యార్థులకు హైదరాబాద్‌లో హస్టల్‌లు ఏర్పాటు చేసి రూపాయి ఖర్చు లేకుండా చదివించే బాధ్యత తనదేనన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి ప్రజలు మళ్ళీ మోసపోవద్దనిఆయన అన్నారు.అదేవిధంగా తన చిరకాల స్వప్నమైన ఆరెంద మానేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణాన్ని నెరవేర్చుతానని ఆయన స్పష్టం చేశారు.ఈ బ్రిడ్జి నిర్మాణంతో ఆరెందకు వెలుగులు వస్తాయని, సీఎం కేసీఆర్ ప్రకటించిన వేయి కోట్లలో రెండువందల కోట్లు ఇక్కడే పెట్టి నిర్మాణం చేయిస్తానన్నారు.అదే విధంగా ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో నష్టపోతున్న రైతులకు వందశాతం న్యాయం చేస్తానని, ఆరెంద, మల్లారం గ్రామాల్లో ముంపుకు గురవుతున్న భూములను ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఇటు సంక్షేమ పథకాలు, తన సేవలు, అభివృద్ధి పనులు ముందుకు సాగాలంటే రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్, మంథనిలో తాను ఎమ్మెల్యేగా గెలిస్తేనే సాధ్యమవుతుందన్నారు.ఈ పనులతో పాటు గ్రామాల్లో తన దృష్టికి తీసుకు వచ్చిన ప్రతి పనిని పూర్తి చేసే బాధ్యత తనదేనని ఆయన హామీ ఇచ్చారు.ప్రజలంతా గొప్పగా ఆలోచన చేసి తనను ఆదరించి ఆశీర్వదిస్తే ఐదేండ్లు మీకు అందుబాటులో ఉండి సేవకుడిగా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## అర తులం బంగారం ఓటుకు పది వేలు

- బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థుల వ్యాఖ్యలపై సర్వత్రా చర్చ
- కరీంనగర్‌లో రచ్చకెక్కుతున్న పంపిణీ ఆరోపణల వ్యవహారం
- ప్రత్యేక దృష్టి సారించిన ఎన్నికల కమిషన్







కరీంనగర్ బ్యూరో, నవంబర్ 27 (మనం న్యూస్) :ఈ సారి అసెంబ్లీకి జరుగుతోన్న ఎన్నికలు కరీంనగర్‌లో వేడెక్కిస్తున్నాయి.. బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులు పంపిణీల వ్యవహారంలో ఒకరిపై ఒకరు చేసుకుంటోన్న ఆరోపణలు, ప్రత్యారోపణలతో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలోనే ఈ ఎన్నికలు అత్యంత ఖరీదైనవిగా చరిత్ర సృష్టించబోతున్నాయా అన్నది చర్చకు వస్తోంది.. బిఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ లక్ష సెల్ ఫోన్‌లు, ఇంటికి అర తులం బంగారం, ఓటుకు పదివేలు పంపిణీ చేస్తున్నారని బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కార్నర్ మీటింగ్‌ల సందర్భంగా బాహాటంగా ప్రకటిస్తున్నారు. అదే విధంగా బండి సంజయ్ తరపునే బిజెపి నాయకులు బంగారం, సెల్‌ఫోన్‌లు, ఓటుకు పదివేలు, మద్యం పంపిణీ చేస్తున్నారని గంగుల కమలాకర్ ఆరోపిస్తుండడం గమనార్హం. ఈ ఇద్దరు అభ్యర్థులు ఒకరిపై ఒకరు పంపిణీల వ్యవహారంలో తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసుకుంటుండడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల్లో గెలిచేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారా..? అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రధానంగా ఎన్నడూ లేని విధంగా యువతకు వేల రూపాయల విలువ చేసే సెల్ ఫోన్‌ల పంపిణీ జరుగుతుందన్నది జోరుగా ప్రచారం సాగుతోంది. వీరిద్దరు చేసుకుంటున్న ఆరోపణల వల్ల స్థానికంగా ఉన్న నాయకులకు తలనొప్పి వ్యవహారంగా పరిణమించింది. ఈ రెండు పార్టీల తరపున ప్రచారానికి వెళ్లిన సందర్భంలో ప్రజలు ఈ విషయమై ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. తమకు సెల్ ఫోన్‌లు రాలేదని, డబ్బులు, బంగారం రాలేదని స్థానిక నాయకుల వద్ద పలువురు ప్రస్తావన తీసుకువస్తుండడంతో ఏమీ చేయలేని పరిస్థితిలో ఆయా డివిజన్ల ఇంచార్జిలు తెల్లముఖాలు వేసే స్థితి నెలకొంది. ఈ పంపిణీ వ్యవహారం ఆరోపణల్లో నిజముందా..? లేదా..? అన్న విషయం పక్కన బెడితే ఇద్దరు అభ్యర్థులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. సదరు అభ్యర్థుల ప్రచార సరళితో పాటు నియోజకవర్గంలో జరుగుతోన్న తతంగాన్ని నిశితంగా పరిశీలి స్తున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా బిజెపి, బిఆర్ఎస్‌ల అభ్యర్థుల ఆరో పణలు నిజమైన పక్షంలో కరీంనగర్ చరిత్రలోనే 2023 ఎన్నికలు అత్యంత ఖరీదైనవిగా రికార్డులే కెక్కడం మాత్రం వాస్తవంగా కనిపిస్తోంది.

## బీసీల ఆత్మగౌరవానికి పాటు పడే నాయకుడికే మా మద్దతు

- తెలంగాణ బీసీ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నరెడ్ల శ్రీనివాస్



మంథని,నవంబర్27,(మనంన్యూస్): బీసీల ఆత్మగౌరవం కోసం నిరంతరం పాటుపడే బహుజన ముద్దుబిడ్డ,బీసీ నాయకుడు, జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ కే మా మద్దతు అని తెలంగాణ బీసీ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నరెడ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు.సోమవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీల సంక్షేమం కోసం మున్నూరు కాపు బిడ్డ జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ చేస్తున్నటువంటి కృషి అమోఘమని,వచ్చే ఎన్నికల్లో ఆయనకు మద్దతు తెలుపుతున్నందుకు గర్వంగా ఉందని అన్నారు.మంథని కి వచ్చేటప్పుడు ఆయన చేసినటువంటి అభివృద్ధి చూసుంటేనే అర్థమవుతుందని,అలాంటి నాయకుడిని అసెంబ్లీకి పంపిస్తే బహుజనుల కోసం కృషి చేస్తారని ఆయన పేర్కొన్నారు. బీసీలంతా ఐక్యంగా ఉండి ఆయన కోసం పనిచేస్తే,మన కోసం ఆయన కచ్చితంగా అసెంబ్లీలో కొట్లాడుతారని ఆయన వివరించారు.బీసీ నేత జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ఆయన తల్లి పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ పేరుమీద అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు.పదవిలో ఉన్నా లేకున్నా జనం కోసం పరితపించినటువంటి బీసీ నేతను గెలిపించుకుంటే బీసీలంతా బాగుపడతారని వారు ముక్తకంఠంతో తెలిపారు.అగ్రవర్ణాల దోపిడి నుండి తప్పించుకోవాలంటే బహుజన బిడ్డ రాజ్యంలోకి రావాలని,అప్పుడే బహుజన రాజ్యం ఏర్పడుతుందని వారు సూచించారు.ఎన్నో సంవత్సరాలుగా అగ్రవర్ణాలు రాజ్యమేలుతూ బీసీలను అనుగదొక్కుతున్నారని, బీసీలంతా మేలుకొని వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మూగల మహేష్,మంచిర్యాల వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టల మల్లేష్,నాయకులు కూర శ్రీనివాస్,ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పెగడ శ్రీనివాస్,ఖానాపూర్ సీనియర్ బీఆర్ఎస్ నాయకులు పుట్ట రామయ్య,బిరుదు లచ్చన్న,గోపాల్పూర్ ఉప సర్పంచ్ మామిడి దేవేందర్,యువ నాయకులు పుట్ట రాజు,పుట్ట మహేష్,ఖానాపూర్ గ్రామ యాదవ సంఘం నాయకుడు అమ్మకుంటి శివకుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బ్రూస్ లీ జన్మదిన వేడుకలు



ఇబ్రహీంపట్నం, నవంబర్ 27 (మనం న్యూస్): మార్షల్ ఆర్ట్స్ యోధుడు బ్రూస్ లీ 82వ జయంతి వేడుకలు జెకెఎ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం బ్రాంచ్ అధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్ శిక్షణా కేంద్రంలో బ్రూస్ లీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కరాటే విద్యార్థులకు స్వీట్లు పంపిణి చేశారు. మార్షల్ ఆర్ట్స్‌కు ప్రపంచ ఖ్యాతి రావడానికి బ్రూస్ లీ పాత్రను జిల్లా ప్రధాన శిక్షకులు ప్రవీణ్ కుమార్ కరాటే క్రీడాకారులకు వివరించారు. బ్రూస్‌లీ 34 ఏళ్లకే తనువు చాలించినప్పటికీ మార్షల్ ఆర్ట్స్‌లో చిరస్థాయిగా తన పేరు సజీవంగా ఉండేలా ఆయన పలు మార్గదర్శకాలు చూపారన్నారు. యువ కరాటే క్రీడాకారులందరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్‌లు విశాల, విశ్వ తేజ, ప్రదీప్, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాల కెసిఆర్‌ను ఇంటికి పంపే సమయం ఆసన్నమైంది..

- తెలంగాణలో కుటుంబ పాలనను అంతం చేయాలి ..
- బిసి రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా



జమ్మికుంట, నవంబర్ 27 (మనం న్యూస్):అబద్ధాల కెసిఆర్‌ను ఇంటికి పంపించే సమయం ఆసన్నమైందని ఇంకా వేచిచూసే ధోరణికి తెరదించి ఈనెల 30న జరిగే ఎన్నికల్లో బిజెపికి అత్యధిక మెజార్టీని కట్టబెట్టి ఈటెల రాజేందర్ ను ఎనిమిదవ సారి గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. సోమవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన సకల జనుల విజయ సంకల్ప సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మంత్రి కెసిఆర్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన సాగుతుందని నీళ్ళు నిధులు నియామకాల పేరుతో ఏర్పాటైన తెలంగాణలో సామాన్య ప్రజలకు ఒరిగింది ఏం లేదని పూర్తిగా కెసిఆర్ కుటుంబానికి లాభం చేకూరిందని విమర్శలు గుప్పించారు. కెసిఆర్ అవినీతిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుందని వచ్చే నెల మూడు తారీకు తర్వాత రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణం కెసిఆర్ కుటుంబ పాలనపై చర్యలు చేపడతామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బిసి రాజ్యాధికారమేనని అమిత్ షా స్పష్టం చేశారు .

### బిఆర్ఎస్ ,కాంగ్రెస్ పార్టీలు రెండు ఒకటే ....

రాష్ట్రంలోని బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ లు రెండు ఒకే కోవకు చెందినవని కెసిఆర్ ప్రభుత్వం కారు స్టీరింగ్ ఎంఐఎం చేతిలో ఉందని అలాంటి కెసిఆర్ ను గద్దె దింపి కుటుంబ పాలనను అంతమొందించే ందుకు ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి దేశ రాజకీయాలను ప్రక్షాళన చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం నాటి రజాకార్ల నైజమును తలపిస్తుందని ఇకనైనా ప్రజలు మేల్కొని కేసీఆర్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన ప్రజలకు సూచించారు. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ముస్లింలకు పెద్దపీట వేస్తూ ముస్లిం సంక్షేమం కోసం పాటుపడుతుంటే రాష్ట్రంలోని కెసిఆర్ అబద్దాల మాటలు చెబుతూ 12 శాతం రిజర్వేషన్ అంటూ ముస్లింలను మోసం చేస్తూ కాలం వెళ్ళదీస్తున్నారని తీవ్రంగా దుయ్యబట్టారు .ప్రపంచ యావనికపై దేశానికి సముచిత స్థానం కల్పించిన నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కేంద్రంలో ఏర్పాటు అయిన నాటి నుండి నేటి వరకు ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతూ ప్రపంచ యావనికపై భారతదేశానికి సముచిత స్థానం కల్పించిన గొప్ప దార్శనికుడు దేశ ప్రధాని నరేంద్ర మోడీ అని కొనియాడారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తూ ప్రపంచంలోనే ఐదవ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందిందని 2026 నాటికి భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెంది ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూపు మరలచే విధంగా దేశం ఆర్థిక అభివృద్ధి సాధిస్తుందని దీనికి ప్రజలందరూ సహకరించి రాష్ట్రంలో ,దేశంలో భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టాలన్నారు .దేశాన్ని ప్రధాని నరేంద్ర మోడీఅభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తుంటే కెసిఆర్ మాత్రం రాష్ట్రాన్ని అప్పులపాతంలో ముందుకు తీసుకు వెళుతూ రాష్ట్ర ప్రజలను నయవంచన గురి చేసున్నారని అమిత్ షా కెసిఆర్ ప్రభుత్వం పై ఫైర్ అయ్యారు . దేశ ప్రజలు ఎన్నో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న రామ మందిరం ప్రారంభాని 2024 జనవరి 22వ రోజున ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుందని దానికి తెలంగాణ రాష్ట్రం నుండి వచ్చే ప్రతి ఒక్క భక్తునికి బిజెపి ప్రభుత్వమే అన్ని ఖర్చులు భరించి దర్శన భాగ్యం కలిగిస్తామని ప్రజలకు హామీని ఇచ్చారు .ఈ కార్యక్రమంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్ , ఈటెల సతీమణి జమునా రెడ్డి ,స్థానిక జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ ,యాప్ టీవీ సీఈవో పాడి ఉదయానంద రెడ్డి ,బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు ,జమ్మికుంట ఇల్లంతకుంట మండలాల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు ,తిరుపతి రెడ్డి ,ఇల్లంతకుంట వైస్ ఎంపీపీ ఆరెల్లి జ్యోత్స్న , బోగంపాడు పిఎసిసి వైస్ చైర్మన్ షఫీ ఖాన్‌తో పాటు బిజెపి నాయకులు. కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## లగిశెట్టి అధ్వర్యంలో సిరిసిల్లలో భారీ ర్యాలీ



సిరిసిల్ల, నవంబర్ 27 (మనం న్యూస్):సిరిసిల్ల నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి లగిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు ఐదు వేల మంది మహిళలు ఆయన గుర్తు బ్యాట్లు చేత పట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు. నెహ్రూ నగర్ నుండి కొత్త బస్టాండ్ నుండి బి వై నగర్, సుందరయ్య నగర్ మీదుగా వెంకంపేట్ మీదుగా నేతన్న చౌక్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలీల ఆత్మ గౌరవ నినాదంతో స్థానిక పద్మశాలి బిడ్డను గెలిపించి ఎమ్మెల్యే గా చేయాలని, అందుబాటులో ఉండే స్థానిక అభ్యర్థి అయిన తనను అధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. వస్త్ర పరిశ్రమ కు తిరిగి పూర్వ వైభవం తీసుకువస్తానని, అధిక సంఖ్యలో వున్న పద్మశాలిలు ఆత్మ గౌరవం కోసం ఎమ్మెల్యే పదవి కి పోటీలో ఉన్నానన్నారు. అదేవిధంగా కార్మికులకు బాధల్లో సుఖాల్లో అండగా ఉంటానని ఏ చిన్న కష్టం వచ్చినా అందుబాటులో ఉంటానని హామీనిచ్చారు. ఇప్పటివరకు తమ ట్రస్ట్ ద్వారా ఐదు వందల మందికి వివాహాల సందర్భంగా పుస్తె, మట్టెలు ఇచ్చి వారి వివాహ కార్యక్రమం తోడ్పాటు అందించినట్లు తెలిపారు.

## టీటీడీ అఖండ హరినామ సంకీర్తనకు ఆహ్వానం

- పయనమైన శివరామకృష్ణ భజన మండలి బృందం



శంకరపట్నం నవంబర్27( మనంన్యూస్):శంకరపట్నం మండల కేంద్రం కేశవపట్నం గ్రామానికి చెందిన శివరామ కృష్ణ భజన మండలికి తిరుమల తిరుపతి దేవస్థానములు నుండి తిరుమలలో మంగళవారం జరగనున్న శ్రీ అఖండ హరినామ సంకీర్తనకు ఆహ్వానం అందింది. ఈ మేరకు కేశవపట్నం సోమవారం వేకువ జామున హనుమాన్ ఆలయ చైర్మన్ తనుకు ఓంకారం, ప్రధాన కార్యదర్శి చల్లా ఐలయ్య ఆధ్వర్యంలో శివరామకృష్ణ భజన మండలి బృందం వేకువ జామున హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించి 15 మంది సభ్యులు పంజాల నరేందర్, మొలంగూర్ చంద్రశేఖర్, గాలం రాజ్ కుమార్, ఆడెపు శ్రీనివాస్, ఆరే వీరన్న, గంపల బాలరాజు, గుర్రం సాయిరాం, జూల కుమార్, గొడిశాల హరీష్, నర్సింగ్, సురేష్, గొల్లపల్లి అనిల్, మంద కుమార్, సనత్ జయసూర్య భజన మండలి బృందం తిరుపతికి పయనమైంది. గతంలో శివరామకృష్ణ భజన మండలి రాష్ట్ర, జిల్లా స్థాయిలలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో జ్ఞాపికలు, పథకాలను అందుకని గుర్తింపు పొందింది. భద్రాచలం, వేములవాడ, పాలకుర్తి వంటి ప్రసిద్ధ దేవాలయాలలో భజన కార్యక్రమాలను నిర్వహించారు. నేడు తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరగనున్న శ్రీ అఖండ హరినామ సంకీర్తనల పాల్గొననున్నారని శంకరపట్నం రైస్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు తణుకు ప్రభాకర్ తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మన్ మోసిన్ అహ్మద్ ఖాన్



కరీంనగర్, నవంబర్ 27 (మనం న్యూస్):కరీంనగర్ జిల్లా వర్ఫ్ బోర్డు మాజీ చైర్మన్, ముస్లిం జాయింట్ ఆక్షన్ కమిటీ చైర్మన్ మోసిన్ అహ్మద్ ఖాన్‌తో పాటు ఆయన అనుచరులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో టిపిసిసి కార్య నిర్వహణ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మోసిన్‌తో పాటు ఆయన అనుచ రులకు కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## వజ్రలో టిఫిన్, అక్షయపాత్రలో ఛాయ్..

- నగరంలో బండి ప్రచారం



కరీంనగర్, నవంబర్ 27 (మనం న్యూస్):కరీంనగర్ బిజెపి అభ్యర్థి, ఎంపి బండి సంజయ్‌కుమార్ సోమవారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని వినూత్నంగా కొనసాగించారు. మోడీ పర్యటన ముగిసిన అనంతరం సాయంత్రం నగరంలో పర్యటించిన ఆయన మొదట భారత్ టాకీస్ సమీపంలోని వజ్ర టిఫిన్ సెంటర్ వద్దకు చేరుకుని కార్యకర్తలతో కలిసి టిఫిన్ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న ప్రజలు, యువతతో చిట్ చాట్ చేశారు. అనంతరం కలెక్టరేట్ సమీపంలోని అక్షయ పాత్ర ఛాయ్ స్టాల్ వద్ద స్థానిక కార్యకర్తలు, మీడియా ప్రతినిధులతో కలిసి ఛాయ్ తాగారు.

## ఈ ఎన్నికల పోరు మూడు పార్టీల మధ్యే

- కౌషిక్ రెడ్డిని గెలిపించి అభివృద్ధిని సాగనీవండి..
  మంత్రి కెటిఆర్



హుజురాబాద్ టౌన్, నవంబర్ 27 (మనం న్యూస్):రాబోయే అసెంబ్లీ ఎన్నికలు వ్యక్తుల మధ్య కాదని, మూడు పార్టీల మధ్య పోరు జరుగుతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నాటి తెలంగాణ ఉద్యమంలో ఎంతోమందిని కాల్చి చంపిన దుర్మార్గపు ఘనత కాంగ్రెస్ దే అన్నారు. బిజెపి మాటలు తప్ప పనిచేయలేదని అన్నారు. రైతుబంధు ఇప్పటికీ 11 సార్లు 70 లక్షల మందికి రైతుబంధు ఇచ్చిన ఘనత కేసిఆర్ ది అన్నారు. రైతులకు రైతుబంధు ఇవ్వాలంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్ర ఎన్నికల కమిషన్ కి విజ్ఞప్తి చేస్తే వారు సానుకూలంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్, బిజెపిలు రైతుబంధు ఇవ్వద్దంటూ లేఖలు రాసి రైతులకు ఇచ్చే రైతుబంధును ఆపిన దుర్మార్గులని అన్నారు. రైతుబంధు వేస్తే రైతులంతా బిఆర్ఎస్ కే ఓటు వేస్తారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి కుట్రలు పన్ని రైతుబంధు ఆపించారని ఆరోపించారు. రైతులకు నోటి కాడికి వచ్చిన ముద్దను లాక్కున్నట్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రెండు పార్టీల సన్నాసులకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని అన్నారు. 2014కు ముందు తెలంగాణలో కరెంటు కష్టాలు ఎలా ఉండేవో మీరు అర్థం చేసుకోవాలని అన్నారు. అప్పుడు ఎవరైనా చనిపోయినా కానీ స్నానాలు చేసుకునేందుకు కూడా పది నిమిషాల కరెంటు ఇవ్వాలంటూ కరెంట్ అధికారులను బ్రతిమిలాడుకునే రోజులు ఉండేనని అన్నారు. ఇప్పుడు తెలంగాణ మొత్తం 24 గంటల కరెంటు ఇస్తూ కేంద్ర ప్రభుత్వం 15 లక్షలు వేసిన వారు బిజెపికి ఓటు వేయాలని లేదా రైతుబంధు, దళిత బంధు లాంటి పథకాలను అమలు చేస్తున్న కెసిఆర్ కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఈసారి హుజురాబాద్ లో కౌశిక్ రెడ్డిని గెలిపిస్తే హుజురాబాద్ కు ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇక్కడ కౌశిక్ రెడ్డి మీద ఉన్న అభిమానాన్ని చూస్తుంటే ఈసారి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే గా గెలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్, కౌన్సిలర్లు కేసిరెడ్డి లావణ్య, తాళ్లపల్లి శ్రీనివాస్ లతోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లిక్కర్ కేసులో ఎవరినీ వదలం

(మొదటిపేజీ తరువాయి)



చేయలేదన్నారు. ఇండ్ల కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధుల ను డబుల్ బెడ్‌రూమ్‌ల పేరుతో నిర్మించి ఇదంతా తమ గొప్పే అంటూ చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఉద్యోగాల మాట ఊసే లేదని, నోటిఫికేషన్‌లు వేసినా లీకులతో నిరుద్యోగుల బతుకులు ఆగమయ్యా యన్నారు. కాళేశ్వరం కమీషన్‌ల కోసం మాత్రమే కట్టారని, మేడిగడ్డ పరిస్థితిని బట్టి చూస్తే అర్థమవుతుందని, నాడు రజాకార్ల పాలన నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎలా అయితే హైదరాబాద్‌కు విముక్తి క లిగించారో అదే స్పూర్తిని మరోసారి చూపుతూ నయా రజాకార్లను సాగనంపాలన్నారు. సామాజిక న్యాయం బీజేపి తోనే సాధ్యమని, తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా బిసి ముఖ్యమంత్రి కాబోతు న్నాడన్నారు. సమ్మక్క సారలమ్మ పేరుతో ట్రైబల్ యూనివర్సిటీని తీసుకుస్తున్నామని, విమో చన దినమైన సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహిస్తా మన్నారు. పార్టీ, మతంతో సంబంధం లేకుండా చిట్ట చివరి వ్యక్తి వరకు సంక్షేమ ఫలాలు అందాలన్నదే తమ లక్ష్యమన్నారు. వ్య వసాయం చేసే రైతుల బాధలను దృష్టిలో ఉంచుకొని క్వింటాల్ వరి ధాన్యానికి మద్దతు ధర రూ.3100 చెల్లిస్తామన్నారు. సిద్దిపేట బీజేపి అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ 38 ఏండ్ల నుండి కేసీఆర్ కుటుంబ కబంధ హస్తాల నుండి సిద్దిపేటను విముక్తి చేయడమే ల క్ష్యంగా పోరాటం సాటిస్తున్నామన్నారు. అభివృది.. అభివృద్ధి.. అం టూ చెప్పడం తప్పితే ఏ ఒక్క కంపెనీ రాలేదు.. ఉద్యోగం ఇవ్వలేదు. లేకలేక ఐఎంఎల్ డిపో వస్తే కూలీ నౌకరీ కోసం రూ.15 లక్షలకో నౌక రీని ఇతర జిల్లాల వారికి అమ్ముకు న్నారని ఆరోపించారు. పోలీస్ రా జ్యంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న సర్కారు కనీసం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, అలాంటప్పుడు ఒక్క ఓటు కూడా ఎందుకు వేయా లన్నారు. విద్యుత్, నల్లా బిల్లులు అడ్డగోలుగా పెంచి సామాన్యుల న డ్డి విరవడమే కాకుండా సిద్దిపేట పట్టణంలో ఎవరైనా ఇల్లు కట్టుకుంటే చాలు కౌన్సిలర్లు రాబంధుల్లా తయారై దోచుకుం టున్నారన్నారు. సిద్దిపేటలో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్రం ఇస్తున్న డబ్బుల తోనే అని, కాదంటే చర్చకు సిద్ధమా అన్నారు. కార్యకర్తలు, అనుయా యులకే దళితబందు, బిసిబంధునిస్తూ అర్హులను మోసం చేస్తున్న స ర్కార్‌కు ఘోరీ కట్టే సమయం ఆసన్నమైంద న్నారు. అంతకుముందు రూరల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ నుండి భారీ ద్విచక్ర ర్యాలీని నిర్వహిం చారు. ముస్తాబాద్ చౌరస్తా, విక్టరీ చౌరస్తా, శివాజీ చౌక్, సుభాష్ రోడ్ ల మీదుగా పాత బస్టాండ్ చేరుకుంది. ఈ కార్యక్రమంలో నాయకులు వంగ రాంచంద్రారెడ్డి, చొప్పదండి విద్యాసాగర్, లింగంపల్లి శ్రీనివా స్, బాసంగారి వెంకట్, పత్రి శ్రీనివాస్, తొడుపునూరి వెంకటేశం, దా బా నరేష్, కోడూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## మూడురోజులు మద్యం దుకాణాలు బంద్

- ఎక్సైజ్ సీఐ రాధ



మెట్ పల్లి నవంబర్ 27 (మనం న్యూస్): కోరుట్ల నియోజకవర్గంలో రెండు రోజులు మద్యం దుకాణాలు, బార్లు, కల్లుదుకాణాలు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం బంద్ పెడుతున్నట్లు ఎక్సైజ్ సీఐ రాధ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెట్ పల్లి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోగల మెట్ పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కోరుట్ల, కథలాపూర్ మండలాల్లో మద్యం, గుడుంబా, నల్ల బెల్లం, పటిక లాంటివి అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు ఇప్పటివరకు 185 కేసులు నమోదు చేసి 38 మందిని అరెస్టు చేశామన్నారు 1350 లీటర్ల గుడుంబా 470 కిలోల బెల్లం 4ద్విచక్ర వాహనాలు 314. 37 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నామన్నారు 87. 540 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు ఆమె తెలిపారు వివిధ మండలాలలో ఎమ్మార్వోల ఎదుట ఇప్పటివరకు 29 మందిని బైండోవర్ చేశామన్నారు రాష్ట్రంలో జరుగు సాధారణ ఎన్నికల దృశ్య 28వ తేదీ మంగళవారం సాయంత్రం 5 నుండి 30వ తేదీ గురువారం సాయంత్రం 5 గంటల వరకు సర్కిల్ పరిధిలో గల మద్యం దుకాణాలు 25, బార్లు 6, కల్లు దుకాణాలు మూసి ఉంటాయన్నారు అందరూ ఎన్నికల కోడ్ ను పాటించాలని ఆమె కోరారు.

## విశ్వబ్రాహ్మణులను గుర్తించింది : సతీష్ కుమార్

- శ్రీరామోజు రాజ్ కుమార్



చిగురుమామిడి,నవంబర్27(మనంన్యూస్):విశ్వబ్రాహ్మణులను గుర్తించింది బిఆర్ఎస్అభ్యర్థి సతీష్ కుమార్ అని విశ్వబ్రాహ్మణులను గుర్తించింది ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో మండల అధ్యక్షులు శ్రీరామోజు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మండల విశ్వ బ్రాహ్మణ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీపీ కొత్తవినిత శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ రామోజీ రజిత కృష్ణమాచారి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వ బ్రాహ్మణులు అనాదిగా అణిచివేతకు గురయ్యారని అలాంటి వారిని ఆర్థికంగా రాజకీయంగాఎదుగుదలకు తోడ్పాటునందించింది బిఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యే ఓడితెల సతీష్ కుమార్ మాత్రమేనని వారు అన్నారు. విశ్వ బ్రాహ్మణులను గుర్తించి వారికీ కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, హుస్నాబాద్ కోర్టు ఏజీపీగా, పలు నామినేటెడ్ పోస్టులలో రాజకీయ ప్రాధాన్యమిచ్చి విశ్వబ్రాహ్మణులను గుర్తించారని 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనల్లో ఎన్నడూ విశ్వబ్రాహ్మణులకు గుర్తింపు ఇవ్వలేదని కనుక విశ్వబ్రాహ్మణులను గుర్తించిన ఎమ్మెల్యే సతీష్ కుమార్ ను తిరిగి మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని వారు కోరారు. ఇందులో హుస్నాబాద్ కోర్ట్ ఎజీపీ కన్నోజు రామకృష్ణ, కోహెడ మాజీ ఎంపీపీ తిప్పరపు శ్రీకాంత్, మాజీ సర్పంచ్ కూరెళ్ల వెంకటయ్య,ఉలంపల్లి ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, వార్డ్ మెంబెర్ విష్ణమాచారీ, గొల్లపల్లి అరుణ, వెంకటేష్ శ్రీకాంత్ విశ్వబ్రాహ్మణ విశబ్రాహ్మన సంగ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మద్యం దుకాణాల మూసివేత



కరీంనగర్ క్రైం, నవంబర్ 27 (మనం న్యూస్):ఈ నెల 30న ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, తీసుకునే ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా తాడి దుకాణాలు, వైన్ షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లు, హోటళ్లలో మద్యం సరఫరా, క్లబ్బులు, స్టార్ హోటల్ లో మద్యం సరఫరా నిషేధించినట్లు సిపి అభిషేక్ మొహంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న సాయంత్రం 5 గంటలనుండి 30వ తేది రోజు ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు, తిరిగి కౌంటింగ్ నిర్వహించే డిసెంబర్ 3వ తేదీ ఓట్ల లెక్కింపు కార్యక్రమం ముగిసేంత వరకు నిబంధనలు వర్తిస్తాయని పేర్కొన్నారు. ఒకవేళ ఏదైనా రీపోల్ జరుపుటకు నిర్ణయించినట్లయితే ఆరోజు కూడా కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా మద్యం అమ్మకాలు, సరఫరా నిషేధిస్తున్నట్లు చెప్పారు. ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ఎన్నికల నియామవళిని ప్రతి ఒక్కరు పాటించాలి

జాజిరెడ్డిగూడెం, 27సెప్టెంబర్(మనం న్యూస్)ః ఎన్నికల నియామవళిని ప్రతి ఒక్కరు పాటించాలని ఎస్ఐ బి. అంజి రెడ్డి తెలిపారు. సోమవారం అర్వపల్లిలో కేంద్ర బలగాలు స్థానిక పోలీసులతో కలిసి వాహనాలను చెకింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేది 28.11.2023 సాయంత్రం 5.00గంటల వరకు జిల్లాలో ఎన్నికల ప్రచారం ముగుస్తుందని ఆదిశగా అన్ని పార్టీలు ప్రచారం ముగించుకోవాలని అన్నారు.

# రైతులకు కన్నీరు తప్ప బోరు నీరు రాలే

- దామోదర్‌రెడ్డి పాలనలో పేట ప్రజలకు మూసీ మురికి నీరు
- ఇండ్ల నిర్మాణంలో తెలంగాణాను నెంబర్‌వన్ చేయడమే కేసిఆర్ పట్టుదల
- పిక్కు తినటానికి ముసలి పులి మాటున నక్కలు తోడేళ్లు
- ఎన్నికల ప్రచారంలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

సూర్యాపేట, నవంబర్ 27, (మనం ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులకు కన్నీరు తప్ప బోరు నీరు రాలేదని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గం పరిధిలోని చివ్వెంల, ఆత్మకూర్ఎస్ మండలాల్లోని రాంకోటి, జగన్, ఏపూర్ తండాలు, ఏనుబాముల గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.... నలుగురికి అన్నం పెట్టే అన్నదాత కాంగ్రెస్ హయంలో అల్లాడాడని, దామోదర్‌రెడ్డి ఒక పక్క రోడ్డు వేస్తే, నా పాలనలో వందకు పైగా రహదారుల నిర్మాణం చేపట్టామని అన్నారు. మాట తప్పిన చరిత్ర నాకు ఎప్పుడులేదని, ప్రజలకు సరకు ప్రాణం పోయేంత వరకు పని చేస్తానని, పులులు, సింహాలతో ఓరిగేది ఏమిలేదని విమర్శించారు. మనుషులను పిక్కుతినటానికి ముసలి పులి మాటున కాచుకుర్చున్న నక్కలు, తోడేళ్లతో జాగ్రత్త అని, పేరుకే వైట్ హౌజ్, జరిగేవి మాత్రం చీకటి పనులని విమర్శించారు. హస్తం పార్టీ దొంగ నాటకాలు ఇప్పటికే ప్రజలు గుర్తించారని, ఆ పార్టీకి ఓటు వేస్తే నీళ్లు, నిధులు రావాని, మోస పూరిత వాగ్దానాలతో పోచంపాడు పేరుతో వరుసగా ఆరు సార్లు ఓటు వేయించుకుని రైతులను నిండా ముంచిన చరిత్ర దామోదర్‌రెడ్డిదని అన్నారు. గ్రామాలలో బోర బావులు పట్టణ ప్రజలకు మురికి నీళ్లను తాగించిన దుర్మార్గుడు దామోదర్‌రెడ్డి అని దుయ్యబట్టాడు. రైతులే కూలీలతో కలిసి వలసలు పోయే పరిస్థితి ఉండేదని, ఆడపడుచులు నీళ్ల కోసం దర్నా చేస్తుంటే ఆ బిందేలు తన్నుకుంటు పోయిన పాపపు చరిత్ర ఆర్‌డిఆర్, ఆయన అనుచర గణందని అన్నారు. ము



ప్పై ఏళ్ల ఆయన రాజ్యంలో అత్త కొడళ్ల పంచాయితీలేని ఇల్లు లేదని అన్నారు. రాజకీయ కోట్లాటలు గ్రామాల్లో సర్వసాధారణమయ్యేవని, పదేళ్ల కాలంలో ఆకృత్యాలు రూపు మాపిన నాది, బిఆర్ఎస్ పార్టీదని అన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ అని పేర్కొన్నారు.

### ఎన్నికల ప్రచారంలో మంత్రి సతీమణి

బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తు ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పట్టణంలోని 3వ వార్డులో మంత్రి సతీమణి గుంటకండ్ల సునీత ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మ్యానిఫేస్టోలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలను వివరిస్తు అభివృద్ధిని చూసి ఓట్లు వేయ్యాలని కోరారు. పేట పట్టణం నలువైపులా కాలి నడకన తిరుగుతున్న మంత్రి సతీమణి ప్రచారాన్ని చూసి పట్టణ ప్రజలు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### జగదీష్‌రెడ్డి మద్దతుగా ఐటి ఉద్యోగుల ర్యాలీ

సూర్యాపేట జిల్లా కేంద్రానికి ఐటి హబ్‌ను తెచ్చిన మంత్రి జగదీష్‌రెడ్డికి మద్దతుగా సోమవారం జిల్లా కేంద్రంలో ఐటి ఉద్యోగులు మద్దతు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డి హ్యాట్రిక్ విజయాన్ని తప్పకుండా అందుకుంటారని హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగ కల్పన, ఐటి కొలువులు వేలమందికి విస్తరించాలంటే మళ్లి జగదీష్‌రెడ్డి గెలుపొందాలని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే నెంబర్ వన్ జిల్లా కేంద్రంగా సూర్యాపేటను నిలుపుతారని పలువురు ఐటి ఉద్యోగులు తమ అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు.

### రైతుబంధును నిలిపివేసిన కాంగ్రెస్‌ను ఖతం చేయాలి

రైతుబంధు అమలు విషయంలో ఎన్నికల కమీషన్ ఆదేశాలు దురష్టకరమని ఆనాడు కుట్రపూరితంగా కాంగ్రెస్ ఆపితే నేడు ఎన్నికల కమీషన్ రూపంలో ఆటంకం కలగడం విచారకరమన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసిన ఆపగలిగేది ఈ నాలుగు రోజులేనని, రైతులకు ఏలాంటి బెంగ అవసరంలేదని, తాత్కలిక ఆటంకాలతో కాంగ్రెస్ పైశాచిక ఆనందం పొందుతుందని అన్నారు. త్వరలోనే రైతుల ఖాతలో జమ చేస్తామని వెల్లడించారు.

### శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి దంపతులు



కార్తీక మాసం పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం నందు గల శివాలయంలో మంత్రి గుంటకండ్ల సునీతజగదీష్‌రెడ్డి దంపతులు, కూమారుడు వేమన్‌రెడ్డితో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్తీక దీపాలను గుడి ప్రాంగణంలో దంపతులు వెలిగించారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని పొన్నం ప్రమాణం

- నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా స్థానిక మెనిఫెస్టో విడుదల
- ప్రియాంక గాంధీ ప్రకటించిన మెడికల్ కాలేజీ హామీతో అభివృద్ధికి నాంది అంటూ ప్రకటన



చిగురుమామిడి, నవంబర్ 27 (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేస్తామని పేర్కొంటూ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ప్రమాణం చేశారు. సోమవారం మండలంలోని పొట్లపల్లి శ్రీ స్వయంభూ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వెళ్లిన పొన్నం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దైవ సాక్షిగా ప్రమాణం చేస్తూ అఫిడవిట్‌లపై సంతకం చేశారు. మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి, మిత్ర పక్షమైన సిపిఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల తో కలిసి స్థానిక సమస్యలపై మాని ఫెస్టో ను విడుదల చేశారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనతో విసిగి పోయిన ప్రజలు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేద వానికి మేలు జరుగుతుందని కోరుకుంటున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ లను అమలు చేస్తామని, దైవ సన్నిధిలో ప్రమాణం చేసి, అఫిడవిట్ పై సంతకం చేసి నట్లు తెలిపారు. 2004లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, రైతు ఋణ మాఫీ, ఫీజ్ రియంబర్స్ మెంట్ లాంటి హామీలను, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు నెరవేర్చిందని , 2014 లో మాయ మాటలు చెప్పి , ప్రజల్ని మభ్యపెట్టి అధికారం లోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ప్రజల్ని మోసం చేసిందన్నారు. 2009 లో ఎంపి గా గెలిపించి, ఈ ప్రాంతం నుండి ఇక్కడి ప్రజలు అత్యధిక మెజార్టీ ఇచ్చా రని, తెలంగాణ ఉద్యమ పోరాటంలో భాగమై, పార్లమెంటు లో కొట్లాడానని , జాతీయ స్థాయిలో తెలంగాణ ప్రజల ఆకాంక్షను తెలియ జెప్పడానికి తన వంతు కృషి చేశానని పొన్నం గుర్తు చేశారు. తాను ఎంపిగా ఉన్నపుడు చిత్త శుద్ధితో పని చేసి, కేంద్రీయ విశ్వ విద్యాలయం, పాస్ పోర్ట్ ఆఫీసు సేవలు పార్లమెంటు పరిధిలోని ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు పేర్కొన్నారు. ఇక్కడి ప్రాంత సమస్యలపై పూర్తిగా తనకు అవగాహన ఉందని, ప్రచార కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రతి తండాలో పర్యటించి నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నేరవేర్చెందుకు హుస్నాబాద్ నియోజక అభివృద్దే ధ్యేయంగా స్థానిక మానిఫెస్టో ను విడుదల చేసినట్లు పొన్నం తెలిపారు. తోటపల్లి రిజర్వాయర్ వరదనీటి కాలువ ద్వారా, చిగురు మామిడి సైదాపూర్ మండలాల రైతాంగానికి,దేవాదుల ప్రాజె క్టు నుండి భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల రైతాంగానికి, ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించేలా కృషి చేస్తామని అన్నారు. హుస్నాబాద్‌లో వ్యవసాయదారిత పరిశ్రమలు నెలకొల్పుతామని హామీనిచ్చారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి తగు చర్యలు చేపడతామన్నారు. పర్యాటకరంగ అభివృద్ధిలో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎల్లమ్మ చెరువు, సర్దార్ సర్వాయి పాపన్న గుట్టను, మహాసముద్రం గండిని, రాయికల్ జలపాతాన్ని, శనిగరం ప్రాజెక్టు, పర్యాటకులను ఆకర్షించే విధంగా సుందరీకరించి నిరుద్యోగ యువతకు ఉపాధి లభించే విధంగా కృషి చేయనున్నట్లు పొన్నం ప్రకటించారు. హుస్నాబాద్ బస్సు డిపోను పూర్తిగా ఆధునికరించి ప్రతి పల్లెకు బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పాటు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. నియోజక వర్గంలో నెలకొన్న పలు సమస్యలపై అధికారంలోకి రాగానే నెరవేర్చబోయే హామీలపై మేనిఫెస్టో రూపొందించినట్లు పొన్నం తెలిపారు. హుస్నాబాద్ సభలో ప్రియాంక గాంధీ ఇచ్చిన మెడికల్ కాలేజీ హామీతోనే హుస్నాబాద్ నియోజక వర్గ అభి వృద్ధికి నాంది పడిందని అన్నారు. మెడికల్ కాలేజీ తో ఈ ప్రాంత వైద్య సేవలు మెరుగుపడతాయని అన్నారు. 24 గంటలు తన ఇంటి తలుపులు తెరిచి ఉంచుతానని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధిలో మార్పు జరుగుతుం దని అన్నారు. నియోజకవర్గంలోని 34 బూతుల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, ఏఐ సిసి సెక్రటరీ క్రిస్టోఫర్ తిలక్, అసెంబ్లీ పరిశీలకులు గోపీనాథ్ పలనియప్పన్, పీసీసీ సభ్యులు కేడం లింగమూర్తి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిత్తారి రవి, వైస్ ఎంపిపి దేవసానీ నిర్మల నరసింహారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కర్ర రవీందర్ రెడ్డి, కల్లేపల్లి కావ్య వెంకట్ స్వామి, మాజీ సర్పంచ్ గుర్బూరి చంద్రమౌళి, సింగిల్ విండో డైరె క్టర్లు, వార్డు మెంబర్ లక్ష్మణాచారి, గాలి పెల్లి శ్రీనివాస్, రా మగిరి కుమార్, నాగరాజు, చంద్రయ్య గౌడ్, గాజుల చంద్ర య్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 20 ఏండ్లలో జరగని అభివృద్ధి... 4 ఏండ్లలో చేశా

- అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



పాలకీడు, నవంబర్ 27, (మనం న్యూస్): హుజూర్‌నగర్ ని యోజక వర్గంలో చేసిన అభివృద్ధి పనులే మళ్ళీ తనను గెలిపిస్తా యని 20 ఏండ్ల పాలన కాలంలో జరగని నాలుగున్నర సంవత్సరాల పాలన కాలంలో నియోజకవర్గాన్ని ఎంతో అభి వృద్ధి చేశాన ని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఎన్ని కల ప్రచారంలో భాగంగా పాలకీడు మండలంలో సోమవారం గుడుగుంట్లపాలెం, ముసి ఒడ్డు సింగారం, యల్లాపురం, పాలకీడు, సజ్జాపురం, బెట్టతండా, హనుమయ్యగూడెం, కోమటికుంటతండా, చెర్వు తండా, నాగిరెడ్డిగూడెం, బొత్తలపాలెం, అలింగాపురం, హనుమంతుల గూడెం, మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ... జనం మధ్య ఉంటూ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందిస్తున్న తనను మళ్ళీ ఆశీర్వధించి ఎమ్మెల్యేగా గెలి పించాలన్నారు. నియోజక వర్గంలో తండాల అభివృ ద్ధికి, గిరిజనుల సంక్షేమా నికి కృషి చేశానని, ప్రతిగ్రామానికి అంతర్గత రోడ్లనిర్మాణం, సీసీరోడ్లు, అర్హులైన ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందించానన్నారు. ఈనెల 30న జరగనున్న ఎన్ని కల్లో కారు గుర్తుపై ఓటేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించా లన్నారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రచారం నిర్వహించిన ప్రతి గ్రామంలో, తండాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని డప్పుల చప్పుళ్ళతో కోలాటాలతో, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, ప్ర జాప్రతినిధులు, ముఖ్యకార్యకర్తలు పాల్గొన్నారు.



# వైభవంగా కార్తీక పౌర్ణమి పూజలు

- శివాలయంలో జ్వాలతోరణ, ఏకరుద్రాభిషేకాలు
- భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు



హుజూర్‌నగర్, నవంబర్ 27, (మనం న్యూస్): పవిత్ర కార్తీకమాసంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా ఆదివారం, సోమవారం శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మహిళభక్తులు తెల్లవారి జామునే దేవాలయానికి చేరుకొని ఆయల ప్రాంగణంలో దీపాలు వెలిగించి పూజలు చేశారు. స్థానిక పార్వతి భీమలింగేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారికి అభిషేకాలు, రుద్రాభిషేకం, ప్రత్యేక అలంకరణ, పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో అశేష భక్తుల నడుమ జ్వాలతోరణం, కోటిదీపోత్సవ కార్యక్రమం, ఏకరుద్రాభిషేకాలు జరిగాయి. మన హైందవ సంస్కతి, సాంప్రదాయాలు పండుగలు ప్రతీకలుగా నిలుస్తున్నాయి అని, కార్తీక మాసం అంటేనే పూజా కార్యక్రమాలకు ప్రసిద్ధి అని, మన పూర్వీకులు చెట్లను, పుట్టను, రాయిని, కొండను,నదిని, పశుపక్షాలను, సమస్త ప్రాణి కోటిని దైవ స్వరూపంగా భావించి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని వేధపండితులు కార్తీకపౌర్ణమి విశిష్టతను భక్తులకు వివరించారు. నియోజకవర్గ పరిసర ప్రాంత ప్రజలు ఎంతో భక్తి శ్రద్దలతో కార్తీక పౌర్ణమి పండుగను నిర్వహిస్తున్నారని ఆ భగవంతుని అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గరిడేపల్లి, పాలకీడు మండలాలలో..... గరిడేపల్లి మండల పరిధిలోని కీతవారిగూడెం, పాలకీడు మండల పరిధిలోని గుండుగుట్లపాలెం గ్రామంలో శివాలయంలో కార్తీకపౌర్ణమి వేడుకలను భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. ఆలయాలలో జ్వాల తోరణం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ మోసపూరిత మాటలు ప్రజలు నమ్మొద్దు: మంత్రి

పెన్‌పహాడ్, నవంబర్ 27, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీతో 60 ఏండ్లు గోసపడింది ప్రజలు ఇంకా మరిచిపోలేదని, మళ్లీ ఇప్పుడు మోస పూరిత మాటలతో జనాన్ని నమ్మించేందుకు ప్రయత్నిస్తున్నారని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని దూపాడు, మాచారం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రోజుకు కేవలం మూడు గంటలుమాత్రమే కరెంట్‌ను ఇస్తామని ఆ పార్టీని రాష్ట్ర ప్రజలు ఎలా ఓట్లు వేస్తారని ప్రశ్నించారు. 6 దశాబ్దాల పాలనలో తెలంగాణాను అన్ని రంగాలలో నిర్లక్ష్యానికి గురి చేసిన దగకోరు పార్టీ హస్తం పార్టీఅని విమర్శించారు. సూర్యాపేటలో రౌడీ రాజ్యాన్ని తరిమికొట్టి నేడు శాంతి భద్రతలను నెలకోల్పి అన్ని రంగాలలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించానని అన్నారు. తనను మూడవసారి ఆదరిస్తే మరింతగా అభివృద్ధి పరుస్తానని, కాళేశ్వర జలాలు, మండలానికి తీసుకువచ్చి వ్యవసాయాన్ని పండుగాల చేశానని గుర్తుచేశారు. ఆయనతో ఎంపిపి నెమ్మాది బిక్షం, జడ్పీటిసి అనిత, ఆ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, నాయకులు ఇంద్రసేనారావు, రఫీ, గోపి, ఒంటెద్దు నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బిఆర్ఎస్ అవినీతిని బయటపెడతా
- మహిళా జూనియర్ కాలేజీ, ప్రభుత్వ డీగ్రీ, బానుపూరి యునివర్సిటిని తీసుకువస్తా
- నాపై చెడు ప్రచారాన్ని చేస్తు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు
- ఎస్సారెస్పీ కాలువతో పాటు గోదావరి నీళ్లు తెచ్చిన ఘనత హస్తం పార్టీది
- విద్యుత్ శాఖ మంత్రిగా జగదీష్‌రెడ్డి 9 ఏండ్లలో ఒక్క సబ్‌స్టేషన్‌నైనా తెచ్చాడా
- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

# మంత్రి జగదీష్‌రెడ్డి వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి



సూర్యాపేట, నవంబర్ 27, (మనం ప్రతినిధి) : ఇటివల ఎన్నికల ప్ర చారంలో భాగంగా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తనపై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నాడని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏ ర్పాటు చేసిన విలేకరులసమావేశంలో మాట్లాడుతూ.... తుంగతుర్తి నుండి 4 పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి ఎంతో అభివృద్ధి చేశానని, అలాగే సూర్యాపేటలో 5 సంవత్సరాలు శాసన సభ్యుడిగా కొనసాగి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశానని గుర్తు చేశారు. తుంగతుర్తి శాసన సభ్యుడిగా కొనసాగుతు 1996లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్సారెస్పీ రెండో విడుత నీటికి శంకుస్థాపన చేసిన రూ. 950 కోట్లను మంజురు చేయించానని, 2004లో ముఖ్యమంత్రి రాజశే ఖర్‌రెడ్డి జలయగ్నం ద్వారా సాగు త్రాగునీరు కింద కాలువల పూడికలు తీసి గోదావరి నీరు ఆ నాడే రైతులకు అందించామని గుర్తు చేశారు. అలాగే సూర్యాపేట నియోజకవర్గంలో 2009 లో విజయం సాధించి నియోజకవర్గంలో నాలుగు వందల కేబి కరెంట్, 132 కేబి 14, 143 కేబి సబ్ స్టేషన్‌లను నిర్మించిన ఘనత నాదేనని అన్నారు. అలాగే రైతులకు వెయ్యి ట్రాన్స్‌పర్మార్లు మంజురు చేయడం నిజం కాదా అని ప్రశ్నించా రు. 250 కి.మీ. జాతీయ రహదారి, ఇందిరమ్మ ఫేజ్ 01, 02, 03 విడుత లలో 2500 ఇల్లులను నిర్మించి నిరుపేదలకు అందించామని పేర్కొన్నారు. కనీసం మంత్రి జగదీష్‌రెడ్డి ఒక సబ్ స్టేషన్‌నైనా తొమ్మిది సంవత్స రాలలో తీసుకవచ్చాడా అని ప్రశ్నించాడు. నూతన వ్యవసాయ మార్కెట్, ఎస్సీ, ఎస్టీ కమీటి హాల్లు, అవుట్‌డోర్ స్టేడియం, సిసి రోడ్ల నిర్మాణాలను, శాంతి భద్రతలను అదుపులో ఉంచామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అవినీతిని బయటపెడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నాటక కాంరెడ్డి, టిపిసిసి సభ్యురాలు సంధ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం గడప గడపకు ప్రచారం

- టీపీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి
- బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరికలు



కోట్ పల్లి, నవంబర్ 27, మనం న్యూస్ : వికారాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపుకోసం కోట్ పల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో టీపీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి ఎం ఏ వహీద్ మియా ఆధ్వర్యంలో గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రసాద్ కుమార్ ను బారి మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు. బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరికలు కోటపల్లి మండలం రాంపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అర్ధ మైపాల్ రెడ్డి, నర్సింలు, మహేష్ లు వహీబ్ మీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి వహీద్ మియా కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

## ప్రజల కష్ట సుఖాలలో తోడుండి ఆదుకుంటా

- అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించాలి
- పాలకుర్తి బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



తొర్రూరు, నవంబర్ 27, (మనం న్యూస్) : పాలకుర్తి నియోజకవర్గములో ఉన్న ప్రజల కష్టసుఖాలలో మిమ్ములను ఆదుకుంటూ కాపాడుకుంటానని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకరరావు అన్నారు. సోమవారం మండలములోని సోమారం, జమస్తాన్ పురం. మడిపల్లి, ఎస్వీకే తండా, పోలేపల్లి, మాటేడు, ఫతేపురం, గోపాలగిరి, చీకటాయపాలెం, చర్లపాలెం గ్రామాలలోని ప్రజలు, మహిళలు బతకమ్మలు, కోలాటం నృత్యాలతో స్వాగతం పలికారు. ఆయా గ్రా మాలలో రోడ్ షోలో మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ తెలంగా ణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా ప్రజల అభివృద్ధి చెందాలనే సహ ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలను ప్ర వేశపెట్టి ప్రజల ను అభివృద్ధి పథంలో నడిపిన అభివృద్ధి ప్రదాత కేసి ఆర్ అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసి ఆర్ సహాయ సహకారాలతో అన్ని విధములుగా అభివృద్ధి చేశానన్నా రు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేటీఆర్ కిట్టు, వృద్ధులకు, వితం తువులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు, బీడీ కార్మికులకు నె ల నెల ఆసరా పెన్షన్లు అందిస్తూ పేద ప్రజలను ఆదుకున్న ఘనత మన ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. అంతేకాకుండా పాలకుర్తి నియోజకవర్గంలో సిసి రోడ్లు, సైడు కాలువలు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, సెంట్రల్ లైటింగ్, చెరువుల పునరుద్ధరణ, ఇంటింటికి మంచినీరు అందిస్తున్నామని మంత్ర అన్నారు. అంతేకాకుండా ఎస్సారెస్పీ నుండి నీళ్లను చెరువులను నింపి రైతులు మూడు పంటలు పండిస్తున్నారని అన్నారు. రైతు సంక్షేమం కొరకు రైతుబంధు, రైతు రుణమాఫీ, 24 గంటల కరెంటు, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇచ్చి, ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నామని అన్నారు. అంతేకాకుండా గొల్ల కురుమలకు సబ్సిడీ కింద గొర్రెలు, ముదిరాజ్ బెస్త లకు కుంటలలో చెరువులలో ఉచితంగా చేప పిల్లలను అందించి వారిని అభివృద్ధి పదములో నడుపుతున్నామన్నారు. అభివృద్ధి చేసే కేసిఆర్‌కు ప్రజలందరూ అండగా ఉండాలని కోరారు. ఇదే కాకుండా పాలకుర్తి నియోజకవర్గం అభ్యర్థిగా నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి దయాకర్ రావు గిరిజనులను కోరారు. నన్ను గెలిపిస్తే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాల కోసం కోచింగ్ ఇప్పించి ఉద్యోగాలు ఇప్పిస్తానన్నారు. వచ్చే ప్రభుత్వంలో పెన్షన్ 4000 రూపాయలు ఇవ్వబోతున్నామని అంతేకాకుండా సన్న బియ్యం,400 రూపాయలకు గ్యాస్ సిలిండర్, కెసిఆర్ ఆరోగ్య రక్షణ 15 లక్షలు మహిళా స్వాశక్తి గ్రూపులకు సొంత భవనాలు సౌభాగ్య లక్ష్మి స్కీముతో పేద మహిళలకు నెలకు 3000, తదితర హామీలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు కిషోర్ రెడ్డి, వెంకటనారాయణ గౌడ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, ఆయా గ్రామాల టిఆర్ఎస్ సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

# దొరల తెలంగాణ కావాలా ? ప్రజల తెలంగాణ కావాలా ?




భువనగిరి, నవంబర్ 27, (మనం ప్రతినిధి): తెలంగాణలో బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే మళ్లీ దొరల పాలన వస్తదని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెస్తే ప్రజల తెలంగాణ వస్తదని మరి దొరల పరిపాలన కావాలా... ప్రజల తెలంగాణ పాలన కావాలో మీరే తేల్చాలని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం సోమవారం భువనగిరి లో అంబేద్కర్ చౌరస్తా వద్ద కార్నర్ మీటింగ్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రియాంక గాంధీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందని, ఇక ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అందరి జీవితాల్లో వెలుగులు నిప్పుతామని ఆమె అన్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో మళ్లీ వస్తే వాళ్లే ధనవంతులవుతారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అక్కా చెల్లెలు, అన్నదమ్ములు ప్రజల కోసం ఆలోచించి వారి హక్కుల కోసం పాటుపడతామని ఆమె వివరించారు. 10 సంవత్సరాలు తెలంగాణ ప్రజలు రాష్ట్రాన్ని కెసిఆర్ కు అప్పజెప్పితే ఆయన చేసింది ఏమీ లేదని ఆమె ఆరోపించారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు అన్నదమ్ముల్లాగా పనిచేస్తారని, కానీ ప్రజల కోసం ఏ రోజు కూడా ఆలోచించరని ఆమె ధ్వజమెత్తారు. అంతేగాక వాళ్ళ చిన్న తమ్ముడైన ఎంఐఎం పార్టీ వీళ్ళిద్దరికీ మద్దతిస్తుంటాడని ప్రియాంక గాంధీ విమర్శ శాస్త్రాలు సంధించారు. అలాగే రాహుల్ గాంధీ పైన అప్పుడప్పుడు ఓవైసీ తిక్క తిక్క మాటలు మాట్లాడుతుంటాడని, రాహుల్ గాంధీ దేశ ప్రజల సమైక్యత కోసం కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 3,500 కిలోమీటర్లు పాదయాత్ర చేశాడని అలాంటి వ్యక్తిని విమర్శించే స్థాయి ఓవైసీది కాదని ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. బి ఆర్ ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే ఆదివాసీల హక్కులను పూర్తిగా కాలరాసి వారికున్నటువంటి హక్కులను గుంజుకుంటారని ఆమె అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాజస్థాన్ లో ఉద్యోగాలు ఎలా ఇచ్చామో ఇక్కడ కూడా అలానే ఇస్తామని ఆమె స్పష్టం చేశారు. అంతేగాక నిరుపేదలకు ఇల్లు కట్టుకోవడానికి ఇంటి స్థలంతో పాటు ఐదు లక్షలు సహాయం చేస్తామని, అదేవిధంగా అక్కచెల్లెళ్లకు ప్రతి నెల మొదటి తారీకున 2500, ఆడబిడ్డల వివాహానికి ఒక లక్ష రూపాయలు తులం బంగారాన్ని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఒక్క రైతుకు 500 బోనస్, రైతు భరోసా కింద రూ.500కె గ్యాస్ సిలిండర్, అలాగే రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ తో పాటు ఇంటి కరెంటు వాడకానికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటును అందిస్తామని ఆమె వివరించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని ఆమె అన్నారు. ఇంకా ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఆమె అన్నారు. చతిస్గడ్ రాజస్థాన్లో ఇచ్చిన హామీలు అమలు చేశామని ఇక్కడ కూడా ఇచ్చిన మాట ప్రకారంగా ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని ప్రియాంక గాంధీ తేల్చి చెప్పారు. దళిత బిడ్డల కోసం 3 కార్పొరేషన్లను ఏర్పాటు చేసి అందుకు 750 కోట్లు నిధులు విడుదల చేసి దళిత బిడ్డలను కాపాడుకుంటామని ఆమె స్పష్టం చేశారు. అదేవిధంగా రాజస్థాన్ చతిస్గడ్‌లో ఆరోగ్య పథకం కింద పది లక్షలు వైద్యానికి అందించడం జరుగుతుందని, తెలంగాణలో కూడా అదే పద్ధతిలో అమలు చేస్తామని ఆమె అన్నారు. ఇంకా యువకులకు విద్యా భరోసా కోసం ఐదు లక్షల కార్డు ఇస్తామని ఆమె అన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రియాంక గాంధీ హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ఉద్యమకారులకు 25 వేల పెన్షన్ ఇస్తామని ఆమె అన్నారు. ప్రభుత్వం లాక్కున్న ఆదివాసీల భూములను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తిరిగి ఇస్తామని ఆమె అన్నారు. అలాగే రాష్ట్రం కోసం తెలంగాణ బిడ్డలు ఎన్నో త్యాగాలు చేశారని, మీ త్యాగాలను తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించే సోనియా గాంధీ రాష్ట్ర ఏర్పాటును చేయడం జరిగిందని, సాధించుకున్న రాష్ట్రంలో ఏ ఒక్కరికి కూడా ఉద్యోగాలు లేవని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమంది యువకులు, నిరుద్యోగులు ఉద్యోగాల కోసం పరీక్షలు రాస్తే ఆ పత్రాలను కూడా ఈ తెలంగాణ ప్రభుత్వం లీక్ చేసి విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని ఆమె ధ్వజమెత్తారు. ఎంతోమంది చదువుకొని నిరుద్యోగులుగా ఉపాధి లేక ఉన్నారని మీరు చేసిన పోరాటం ఇందుకేనా అని ఆమె అన్నారు. ఇంకా చెప్పాలంటే పైనుండి కిందిదాకా మొత్తం అవినీతి మయమేనని ఆమె బిఆర్ఎస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కాళేశ్వరం త్రిబుల్ ఆర్ విషయంలో ఎంత అవినీతి జరిగిందో మీకు తెలుసని త్రిబుల్ ఆర్‌తో బిఆర్ పార్టీలో ఉన్న నాయకులు ధనవంతులయ్యారని, మీరు మాత్రం పేదలుగానే మారారని ఆమె అన్నారు. బిఆర్ఎస్ బిజెపి ఎప్పుడు కూడా అధికారంలో ఉండాలన్న దృక్పథం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆమె విమర్శించారు. తెలంగాణలో ప్రభుత్వం తేవడానికి మీరు అమ్మకానికి లేరని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు అమ్ముడు పోకుండా ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రియాంక గాంధీ పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి పదేళ్ల పరిపాలన చేయమంటే ఫామ్ హౌస్‌లో పడుకున్నారు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని ఆమె తీవ్ర విమర్శలు చేశారు. ఈసారి కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలంటే మీరే ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఆమె సూచించారు. మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ ఇండ్లు రావని, ధరణి పోర్టల్‌లో ఇండ్లు వాకిళ్లు మొత్తం లాగేసుకుంటారని ఆమె అన్నారు. ప్రజా సమస్యలు వినడానికి సమయం లేని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఆమె కోరారు. అదేవిధంగా స్థానిక సమస్యలపై ఇక్కడున్న ఎమ్మెల్యే కూడా స్పందించడని ఆమె ఆరోపించారు. త్రిబుల్ ఆర్ విషయంలో అనిల్ కుమార్ రెడ్డి మీలో ఉండి పోరాటం చేస్తూ మీకు మద్దతుగా ఉంటున్నాడు కదా అని ఆమె అన్నారు. ఇంకా నోట్ల రద్దు సమయంలో జీఎస్టీ తో మీరు ఇబ్బందులు పడుతున్నా అధికారంలో ఉన్న ప్రభుత్వం పట్టించుకోలేదని ఆమె ఆరోపించారు. భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డికి అవకాశం ఇచ్చి అత్యధిక మెజార్టీతో నియోజకవర్గ ప్రజలు గెలిపించాలని ప్రియాంక గాంధీ కార్నర్ మీటింగ్‌కు వచ్చిన ప్రజలను కోరారు. కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, భువనగిరి ఖిల్లా పై ఎగిరేది కాంగ్రెస్ జెండాయే అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఒక్క అవకాశం తనకు ఇస్తే భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఒక్కసారి తనకు అవకాశం ఇచ్చి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి 10 సంవత్సరాలు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సమస్యలు పరిష్కారం కాలేదని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి ఆయన సొంత ప్రయోజనాలకు సమయం కేటాయిస్తున్నాడు తప్ప ప్రజల కోసం ఏమాత్రం కేటాయించడం లేదని ఆయన ఆరోపించారు. ఈ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవకుడిగా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. అలాగే కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను కూడా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మానిక్ రావు ఠాక్రే, ఆలేరు మాజీ ఎమ్మెల్యే మోత్కుపల్లి నరసింహులు, అండెం సంజీవరెడ్డి, తంగేళ్లపల్లి రవికుమార్, ప్రమోద్ కుమార్, కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుమారుడు కుంభం శ్రీ రామ్ రెడ్డి, కుమార్తె కుంభం కీర్తి రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### కార్నర్ మీటింగ్‌కు భారీగా తరలివచ్చినం జనం

భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం సోమవారం భువనగిరిలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌కు ప్రియాంక గాంధీ హాజరు కావడంతో ఈ సమావేశానికి నియోజకవర్గం నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు బోనగిరి పట్టణం మండల ప్రజలతోపాటు బీబీనగర్, పోచంపల్లి, వలిగొండ, మండలాల నుండి వందలాది వాహనాలలో మహిళలు, పురుషులు, యువకులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. దీంతో భువనగిరి పట్టణం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది. ముందస్తుగా పోలీసులు వాహనాలను పట్టణ కేంద్రంలోకి రాకుండా వలిగొండ నుండి వచ్చే వాహనాలను ఫ్లైఓవర్ వద్ద ఆపేశారు. అక్కడి నుండి ప్రజలు కాలినడకన సమావేశానికి హాజరయ్యారు. ప్రియాంక గాంధీ ప్రసంగిస్తున్న సమయంలో కార్యకర్తల నినాదాలతో భువనగిరి పట్టణం మారుమొగింది. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేశారు.

# కాంగ్రెస్, కేసీఆర్‌ల మధ్య మ్యాచ్ ఫిక్సింగ్

మంచిర్యాల, నవంబర్ 27, (మనం న్యూస్): కాంగ్రెస్, కేసీఆర్‌ల మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే సింగరేణి కార్మికులకు ఆదా యపు పన్ను రద్దు చేస్తామని ప్రకటించారు. ఎన్నికల ప్రచారంలో భా గంగా మంచిర్యాల పట్టణంలో బిజెపి అభ్యర్థి రఘునాథ్ ఎరవెల్లిని గెలిపించాలని కోరుతూ నిర్వహించిన రోడ్ షోలో పాల్గొన్నారు. మధ్యా హ్నం అయన మంచిర్యాల కలెక్టర్ కార్యాలయం వద్ద హెలిపాడ్ దిగి అక్కడినుంచి కారులో భారీ బందోబస్తు మధ్య ఫ్లై ఓవర్ దగ్గరకు చేరుకోగానే పార్టీ నాయకులు, కార్యకర్తలు అమిత్‌షాకు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీనివాస్ టాకీస్, ముఖరం చౌరస్తా, అర్చన టెక్స్ చౌరస్తా, వెంకటేశ్వర్ టాకీస్ వరకు రోడ్ షో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వాన్ని మార్చుదా మా లేదా అని ప్రజలను ఉద్దేశించి ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే బీఆర్ఎస్‌కు వేసినట్లేనన్నారు. 2014, 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వారిని గెలిపిస్తే వారందరూ బీఆర్ఎస్ పార్టీలో చేరారన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపిస్తే ఇక్కడ రాష్ట్రంలో కెసిఆర్ ను ముఖ్య మంత్రిని చేస్తారని, డిల్లీలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసారని ఇదే వారికి కావలసిందన్నారు. ఇక్కడ బిజెపి బిసి ప్రభుత్వం వస్తుంది, ఢిల్లిలో మరోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం వస్తుందన్నారు. మన తెలం గాణా రాష్ట్రంలో మన ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణా విమోచన దినోత్సవాన్ని జరుపుకుందామన్నారు. ఓవైసికి భయపడుతున్న కెసిఆర్ 17 సెప్టెంబర్‌న తెలంగాణా విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపడం లేదని అమిత్ షా విమర్శించారు. కెసిఆర్ ప్రభుత్వం ముస్లింలకు



4శాతం రిజర్వేషన్‌లు ఇచ్చిందని, తమ పార్టీ ఇక్కడ అధికారంలోకి వస్తే ఆ రిజర్వేషన్‌లను తొలగిస్తామని, ఆ నాలుగు శాతం బిసిలకు ఇస్తామన్నారు. అదేవిదంగా మాదిగలకు కూడా ఎస్.సి వర్గీకరణ చేస్తామని అన్నారు. ఇక్కడ మీరు బిజెపికి అధికారం ఇస్తే బి.సి.ని ముఖ్యమంత్రిని చేస్తామన్నారు. బి.ఆర్.ఎస్.కు వి.ఆర్.ఎస్ ఇవ్వాలని, ఇక్కడ ఎరవెల్లి రఘునాథన్‌ను భారీ మజార్తీతో గెలిపించా లని, మీకు బిజెపి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు ఈ సమా వేశంలో నాయకులు బండి రమేష్, కె.నాగేశ్వర్ రావు, పార్టీ ఎన్నికల ఇంచార్జీ వేణుగోపాల్ రెడ్డి, ఉమ్మడి జిల్లా పార్టీ పరిశీలకుడు మహేష్, బి.జే.వై.ఎం నాయకుడు తులా ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి జైన్, డాక్టర్ రఘునందన్, పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు ఆపిన కాంగ్రెస్‌ను బొంద పెట్టండి




సుల్తానాబాద్, నవంబర్ 27, (మనం న్యూస్) : రైతుబం ధును ఆపిన కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని రాష్ట్ర మున్సిప ల్ శాఖ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు నిచ్చారు. సోమవా రం పెద్దప ల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణం లో నిర్వహించిన రోడ్‌షోలో మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ముం దస్తు పెట్టుబడి అందించేందుకు రైతుబంధు పథకం ప్రారంభిం చారన్నారు. ఇప్పటికే 11 సార్లు రైతుబంధు ఇచ్చారని, కేంద్ర ఎన్నికల సంఘం సైతం రైతుబంధు నిరంతర ప్రక్రి య కాబట్టి రైతుల ఖాతాల్లో రైతు బంధు నిధులు వేసుకోవచ్చని ఆ దేశా లు ఇచ్చారన్నారు. ఓటమి భయంతో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఫిర్యాదుతో బీజేపీ ఢిల్లీలో కుట్ర చేసి కేంద్ర ఎన్నికల సం ఘం నుండి తిరిగి రైతుబంధును వేయకుండా ఆదేశాలు ఇ ప్పించారన్నారు. అటువంటి కాంగ్రెస్, బీజేపీలకు ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి దాసరి మ నోహర్ రెడ్డిని గెలిపిస్తే డిసెంబర్ 3 తర్వా త ప్రతి మహిళకు మూడు వేల రూపాయలు అందుతాయన్నా రు. 400 రూపాయలకే సిలిండర్ అందిస్తామని, తెల్ల రేషన్ కా ర్డు గల ప్రతి ఒక్కరికి సన్న బియ్యంతో పాటు ఐదు లక్షల రూ పాయల బీమా అందిస్తామన్నారు. సన్యాసులకు ఓటు వేస్తే అ భివృద్ధి జరగదని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న మనోహర్ రెడ్డికి మరోసారి పట్టం కట్టాలని పిలుపు ని చ్చారు. దాసరిని గెలిపిస్తే నియోజకవర్గంలో కొలనూరు, గర్రెప ల్లి, పెద్దపల్లి రూరల్ మండలాలు ఏర్పాటు చేస్తామన్నారు. రోడ్ షోలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, ఎంపీ వెంకటేష్ నేత తో పాటు, పౌర సరఫరాల ఛైర్మెన్, జిల్లా ఛైర్మెన్‌లు, ఎంపీపీలు, మున్సిపల్ ఛైర్మెన్, జడ్పీటీసీలు, సీనియర్ నాయకులు, ఛైర్మెన్ లు, వైస్ ఛైర్మెన్‌లు, మండల పార్టీ అధ్యక్షులు, రైతు సమితి మండలకో ఆర్డినేటర్‌లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్ లు, పట్టణాధ్యక్షులు, ఉప సర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు, కో ఆప్షన్ లు, మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీ లు, మాజీ ప్రజా ప్ర తినిధులు, డైరెక్టర్‌లు, భారాస ప్రజాప్రతినిధు లు, నాయకు లు, కార్యకర్తలతో పాటు వేలాది సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ బీజేపీ దొంగల దండు బయలుదేరింది

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



బోధన్, నవంబర్ 27, (మనం న్యూస్): ఎన్నికలను సాకుగా చేసుకుని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ దొంగల దండు బయలుదేరిందని బీఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కవిత అన్నారు. సోమవారం బోధన్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి షకీల్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలోని ఉట్పల్లి, బెల్లాల్, ఎరాజ్‌పల్లి, సంగం, మినార్పల్లి, భవానిపేట గ్రామాలలో రోడ్‌షో నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చే బీఆర్ఎస్ పార్టీ కావాలా, 3 గంటల కరెంట్ ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ కావాలా అంటూ ప్రజలను ప్రశ్నించారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఇచ్చిన ప్రతి హామిని అమలుపరిచామని అన్నారు. చెప్పింది చేసి చూపించడం ఒక్క కేసిఆర్‌కే సాధ్యమన్నారు. టిఆర్ఎస్ పార్టి అధికారంలోకి వచ్చిన వెంటనే బీడి కార్మికులకు కట్ ఆఫ్ డేట్‌తో సంబంధం లేకుండా పెన్షన్లు అందిస్తామని హామి ఇచ్చారు. సౌభాగ్యలక్ష్మి పేరిట గ్రుహిణిలకు ప్రతి నెల 3 వేలరూపాయలను అందజేస్తామన్నారు. నూతన రేషన్ కార్డులను అందజేసి రేషన్ షాపు ద్వారా ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందిస్తామని అన్నారు. పేదవారి వైద్యం కోసం ఇప్పటివరకు ఐదు లక్షలుగా ఉన్న వైద్యసహాయ ఖర్చును 15లక్షలకు పెంచుతున్నట్లు తెలిపారు. సోంత ఇంటి నిర్మాణం కోసం స్థలం లేని నిరుపేదలకు స్థలం కేటాయించి పట్టాలు ఇస్తామని గ్రుహ నిర్మాణానికి గ్రుహలక్ష్మి ద్వారా మూడు లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తే రైతు భరోసాను 15 వేలకు పెంచుతామని అన్నారు. ఐదేండ్లకు ఒకసారి కనబడే సుదర్శన్ రెడ్డికి ఓటు వేస్తే దళిత బంధు, రైతుబంధు, బీసి బంధు అన్ని పోతాయని అన్నారు. నిరంతరం అందుబాటులో ఉండే బిఆర్ఎస్ అభ్యర్థి షకీల్‌కు ఓటేసి భారి మెజారిటితో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే కవితతో పాటు బిఆర్ఎస్ నాయకులు వెంకటరెడ్డి, శ్రీనివాస్, లక్ష్మన్, హనుమంతు, ముత్తారెడ్డి క్రుష్ణప్రసాద్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఎన్ఆర్ఐలు మద్దతు

పాలకుర్తి, నవంబరు 27, మనం న్యూస్ : బిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబె ల్లి దయాకర్ రావు ను గెలిపించడానికి మేము పూర్తి మద్దతుని ప్రకటిస్తు న్నామని ఎన్నారై అనిల్ కుర్మాచలం తెలిపారు. మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అనునిత్యం ప్రజలలో ఉండే ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు ఖాయమని ఝాన్సీ యశస్విని రెడ్డి డిపాజిట్ గల్లంతవుతుందని అన్నారు. తెలంగాణలో చేసిన కేసీఆర్ ప్రవేశపెట్టిన పథ కాలు అభివద్ధి పనులు కాంగ్రెస్ హయాంలో జరగలేదని తెలిపారు. ని యోజకవర్గం అభివద్ధి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోఎర్రబెల్లి దయాన్న చే సి చూపించారని, అత్యంత వైభవోపేతంగా సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారనీ దయన్న చేసిన అభివద్ధి పనులే ప్రజల గుండెల్లో చేరగానే ము ద్రగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నారై లు ఆబోతు మ.దు యాదవ్, నవీన్ రెడ్డి, రావారపు సతీష్, ఇస్నాంపల్లి రమేష్, లక్ష్మారెడ్డి, ప్రవీణ్ పంతుల, గణేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# గుజరాత్ తీసుకున్న అతి చెత్త నిర్ణయం ఇదే..




• టీమిండియాకు కూడా దెబ్బ?

ఐపీఎల్ మినీ వేలానికి ముందు అందరికీ షాకిచ్చిన టీం గుజరాత్ టైటాన్స్. తొలి సీజన్లో ట్రోఫీ అందించి, రెండో సీజన్లో రన్నరప్గా నిలిపిన కెప్టెన్ హార్దిక్ పాండ్యాను ఆ టీం ముంబైకి ట్రేడ్ చేసేసింది. అనంతరం శుభ్మన్ గిల్ను కెప్టెన్ చేసింది. ఈ నిర్ణయం సరైంది కాదని నిపుణుల అభిప్రాయం. ఎందుకంటే? కుర్రాడిపై భారం..: శుభ్మన్ గిల్ ఇంకా చాలా యంగ్ ప్లేయర్. దానికితోడు ఇప్పుడిప్పుడే అంతర్జాతీయంగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంటున్నాడు. ఇలాంటి ప్లేయ్ర కెప్టెన్సీ చాలా భారం చూపిస్తుంది. దీంతో ఆట గాడిగా అతని ఎదుగుదల కుంటుపడే అవకాశం ఉంది. ఏడాది కాలంగా భారత్ తరఫున నిలకడగా రాణిస్తున్న అతను.. కెప్టెన్సీ వల్ల తడబడితే అది కేవలం ఐపీఎల్కే కాదు.. టీమిండియాకు కూడా నష్టమే. మంచి ఆప్షన్..:గుజరాత్ వద్ద కెప్టెన్సీ కోసం మరో మంచి ఆప్షన్ ఉంది కూడా. కివీస్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ ఆ జట్టులో ఉన్నాడు. ఈ ఏడాది ఐపీఎల్ తొలి మ్యాచులో గాయపడిన అతను.. రీఎంట్రీలో వరల్ కప్లో అద్భుతంగా ఆడాడు. కాబట్టి ఐపీఎల్లో కూడా మంచి ఫామ్ కనబరుస్తాడని నమ్మొచ్చు. ఐపీఎల్లో కూడా కెప్టెన్సీ చేసిన అనుభవం కేన్కు ఉంది. కాబట్టి కేన్కు కెప్టెన్సీ ఇచ్చి, గిల్ను వైస్ కెప్టెన్ చేసి ఉంటే.. కేన్ వద్ద గిల్ కూడా చాలా నేర్చుకునే వాడు. సీనియర్లు ఎక్కువ..:గుజరాత్ జట్టులో గిల్ చాలా యంగ్ ప్లేయర్. అతని చుట్టూ డేవిడ్ మిల్లర్, కేన్ విలియమ్సన్, వృద్ధిమాన్ సాహా, మాథ్యూ వేడ్, మహమ్మద్ షమీ వంటి సీనియర్ ప్లేయర్లు చాలా మంది ఉన్నారు. వీళ్లంతా చాలా కాలంగా ఫ్రాంచైజీ క్రికెట్ ఆడుతున్నారు. ఇలాంటి సీనియర్లు ఉండటం వల్ల కుర్ర కెప్టెన్ తనపై తను నమ్మకం కోల్పోయే అవకాశం ఉంది. ఈ సీనియర్లను ఉంచుకొని కెప్టెన్సీ చేయడం అతనికి పెద్ద సవాల్ అనే చెప్పాలి.

# అతన్ని వదులుకోవడం..



ఐపీఎల్ మినీ వేలానికి ముందు సన్రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ షాకింగ్ నిర్ణయం తీసుకుంది. గతేడాది ఏకంగా రూ.13.25 కోట్లు ఖర్చు పెట్టి కొనుగోలు చేసిన ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ను సన్రైజర్స్ యాజమాన్యం వదిలేసింది. ఇలా అతన్ని రిలీజ్ చేయడం సరైన నిర్ణయం కాదని సన్రైజర్స్ మాజీ కోచ్ టామ్ మూడీ అభిప్రాయపడ్డాడు. ఇలా అతన్ని వదులుకోవడం ఆ తర్వాత సన్రైజర్స్కే దెబ్బ కొడుతుందని మూడీ చెప్పాడు. వేలంలో బ్రూక్ను అంత భారీ ధర చెల్లించకుండానే తిరిగి పొందాలని సన్రైజర్స్ అనుకొని ఉండొచ్చని, కానీ మిగతా ఫ్రాంచైజీలు కూడా బ్రూక్ కోసం భారీగా ఖర్చు పెట్టేందుకు రెడీ అవుతాయని మూడీ వివరించాడు. బ్రూక్ను ఈసారి సగం ధరకే కొనుగోలు చేయాలని సన్రైజర్స్ప్లాన్ చేసి ఉండొచ్చు. కానీ అతన్ని ఇలా వదిలేయడాన్ని సన్రైజర్స్కు ఆ తర్వాత చాలా తలనొప్పిగా మారే అవకాశం ఉంది. ఎందుకంటే బ్రూక్ చాలా ట్యాలెంటెడ్. అన్ని జట్లూ అతని కోసం గట్టిగానే ప్రయత్నిస్తాయి' అని మూడీ చెప్పాడు. ఈ ఏడాది ఐపీఎల్లో బ్రూక్ పరమ చెత్త ప్రదర్శన చేశాడు. కోల్కతా నైట్ రైడర్స్పై ఒక్క సెంచరీ మినహా మిగతా మ్యాచుల్లో ఏమాత్రం రాణించలేదు. 'ఈ విషయంలో మనం గమనించాల్సిన మరో విషయం.. బ్రూక్ ఆడిన తొలి సీజన్. అతను ఆడిన 80 శాతం మ్యాచుల్లో తన సహజసిద్ధమైన స్థానంలో ఆడలేదు' అని గుర్తు చేశాడు. 'బ్రూక్ సాధారణంగా మిడిలార్డర్లో నాలుగో నెంబర్లో ఆడే ప్లేయర్. అతన్ని సన్రైజర్స్ యాజమాన్యం ఓపెనర్గా పంపింది. టీ20 ఫార్మాట్లో అతను అప్పటి వరకు ఒక్కసారి కూడా ఓపెనింగ్ చేయలేదు. అతని పేలవ ప్రదర్శనకు అది కూడా ఒక కారణం అయ్యుండొచ్చు. ఈ విషయంలో ఆ ఫ్రాంచైజీది కూడా తప్పే అని చెప్పొచ్చు' అని చెప్పుకొచ్చాడు.

# ఈ ట్రేడింగులన్నీ.. ఫైనల్లో ఆ రైతును ఢీకొట్టడానికేగా?



ఐపీఎల్ మినీ వేలానికి ముందు ముంబై ఇండియన్స్ జట్టు షాకింగ్ నిర్ణయం తీసుకొని అందర్నీ ఆశ్చర్యపరిచింది. గతేడాది వేలంలో భారీ ధరకు కొనుగోలు చేసిన ఆసీస్ ఆల్రౌండర్ కామెరూన్ గ్రీన్ను ఈ ఏడాది వదిలేసింది. హార్దిక్ పాండ్యా కోసం గ్రీన్ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ట్రేడ్ ద్వారా పంపేసింది. ఈ వార్త విన్న ముంబై ఫ్యాన్స్ చాలా మంది ఆశ్చర్యపోయారు. అయితే పాండ్యా మళ్లీ ముంబైకి రావడంతో వాళ్ల టెన్షన్ కొంత తగ్గిందనే చెప్పాలి. ఎందుకంటే పాండ్యా ప్రస్తుతం చాలా మంచి ఫామ్లో ఉన్నాడు. వన్డే వరల్ కప్ మధ్యలో అతను గాయపడకుండా ఉండి ఉంటే.. భారత జట్టు ట్రోఫీ నెగ్గేదని కూడా కొందరు అంటు న్నారు. ముఖ్యంగా రిటైన్, రిలీజ్ లిస్టులు కూడా ఇచ్చేసిన తర్వాత పాండ్యాను ట్రేడ్ చేయడం చాలా మందికి అనుమానాలు తెప్పిస్తోంది. ఎంతో మంది అభిమానులు ఇవన్నీ అంబానీ లీలలేనని, ఐపీఎల్ అంతా అంబానీల చేతుల్లోనే ఉందని ఆరోపణలు కూడా చేశారు. పాండ్యాను రిటైన్ చేసుకున్నట్లు గుజరాత్ ప్రకటించిన తర్వాత కాసేపటికే ట్రేడింగ్ చేసుకున్నామని ఎలా చెప్తారని నిలదీస్తున్నారు. ఇలా ట్రేడింగ్ గురించి గొడవ జరుగుతుంటే.. మరికొందరు ఫ్యాన్స్ అసలు దీన్ని సీరియస్గానే తీసుకోవడం లేదు. ముంబై, గుజరాత్ ఈ జట్లన్నీ ఎంత ట్రేడింగులు చేసుకున్నా.. చివరకు ఫైనల్లో రాంచీలో వ్యవసాయం చేసుకునే రైతును ఎదుర్కోవాల్సి ఉంటుందంటూ జోకులు వేస్తున్నారు. గత సీజన్లో చెన్నై సూపర్ కింగ్స్ అద్భుతంగా ఆడి, ఫైనల్ చేరిన సంగతి తెలిసిందే. ఈ సీజన్లో ధోనీ కూడా ఫినిషర్గా సత్తా చాటాడు. దీంతో ఫైనల్ గెలిచిన చెన్నై.. తమ ఖాతాలో మరో ఐపీఎల్ ట్రోఫీ వేసుకుంది. ఇదే విషయాన్ని ఫ్యాన్స్ గుర్తు చేసుకుంటున్నారు. ఇప్పుడు ఐపీఎల్ జట్లు ఎన్ని ప్రయత్నాలు చేసి, ఎన్ని ప్లాన్లు వేసినా.. చివరకు ఫైనల్లో ఈ రాంచీ రైతును ఢీకొట్టక తప్పదని అంటున్నారు.

# మిమ్మల్ని కలవడానికి ఎదురు చూస్తున్నా..



ఐపీఎల్ మినీ వేలానికి ముందు ముంబై ఇండియన్స్ జట్టు షాకింగ్ నిర్ణయం తీసుకొని అందర్నీ ఆశ్చర్యపరిచింది. గతేడాది వేలంలో భారీ ధరకు కొనుగోలు చేసిన ఆసీస్ ఆల్రౌండర్ కామెరూన్ గ్రీన్ను ఈ ఏడాది వదిలేసింది. హార్దిక్ పాండ్యా కోసం గ్రీన్ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ట్రేడ్ ద్వారా పంపేసింది. ఈ వార్త విన్న ముంబై ఫ్యాన్స్ చాలా మంది ఆశ్చర్యపోయారు. అయితే పాండ్యా మళ్లీ ముంబైకి రావడంతో వాళ్ల టెన్షన్ కొంత తగ్గిందనే చెప్పాలి. ఎందుకంటే పాండ్యా ప్రస్తుతం చాలా మంచి ఫామ్లో ఉన్నాడు. వన్డే వరల్ కప్ మధ్యలో అతను గాయపడకుండా ఉండి ఉంటే.. భారత జట్టు ట్రోఫీ నెగ్గేదని కూడా కొందరు అంటు న్నారు. ఈ క్రమంలో తాను ఆర్సీబీకి వెళ్లిపోవడంపై గ్రీన్ కూడా చాలా సంతోషం వ్యక్తం చేశాడు. తాజాగా ఇన్స్టాగ్రాంలో దీనిపై అతను మాట్లాడాడు. ఆర్సీబీ షేర్ చేసిన వీడియోలో ఈ 24 ఏళ్ల ఆసీస్ ఆల్రౌండర్ చాలా సంతోషం వ్యక్తం చేశాడు. అలాగే ఆర్సీబీ హెడ్ కోచ్ ఆండీ ఫ్లవర్తో కలిసి పని చేయడానికి చాలా ఆత్రుతగా ఎదురు చూస్తున్నానని చెప్పుకొచ్చాడు. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పలు టీ20 లీగుల్లో ఫ్లవర్ తనదైన మార్కు చూపించిన సంగతి తెలిసిందే. 'హే ఆర్సీబీ ఫ్యాన్స్.. నేను మీ కామెరూన్ గ్రీన్. నేను ఆండీ ఫ్లవర్తో కలిసి పని చేయడానికి చాలా ఎగ్జయిటింగ్గా ఉన్నా. మీ అందర్నీ చిన్నస్వామి స్టేడియంలో చూసే సమయం కోసం చాలా ఆత్రంగా ఉన్నా' అని గ్రీన్ చెప్పాడు. ఈ ఏడాది ఐపీఎల్ తర్వాత ఆర్సీబీ హెడ్ కోచ్గా మైక్ హెసా న్ పదవీ కాలం ముగిసింది. అతని అగ్రిమెంట్ను ఇంకొంత కొనసాగిస్తారని అంతా అనుకున్నారు. కానీ ఆర్సీబీ మాత్రం ఆ పని చేయలేదు. హెసాన్ స్థానంలో ఆండీ ఫ్లవర్ను తీసుకుంది. బ్యాటింగ్ కోచ్గా కూడా సంజయ్ బంగర్ను తొలగించి కొత్త వారిని తీసుకుంది. ఇలాగైనా ఆ టీం రాత మారుతుందని ఆర్సీబీ యాజమాన్యం ఫీల్ అవుతోంది.



# ఆమెకు వినే ఓపిక లేదు..

## అందుకే ఆమె లైఫ్లో ఎవరు ఉండరు

అక్కినేని నాగ చైతన్య ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఇప్పటికే ఒకపక్క తండేల్ సినిమా షూటింగ్ చేస్తూనే.. ఇంకోపక్క దూత ప్రమోషన్స్లో పాల్గొంటున్నాడు. దూత సిరీస్తో చై.. డిజిటల్ ఎంట్రీ ఇస్తున్నాడు. అమెజాన్ ప్రైమ్ వీడియో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ సిరీస్కు విక్రమ్ కె కుమార్ దర్శకత్వం వహించాడు. డిసెంబర్ 1 నుంచి ఈ సిరీస్.. అమెజాన్లో స్ట్రీమింగ్ కానుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన ట్రైలర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక రిలీజ్ డేట్ దగ్గరపడుతుండటంతో ప్రమోషన్స్ మొదలుపెట్టిన చై.. అన్ని తానే అయ్యి చేస్తున్నాడు. తెలుగు, హిందీ భాషల్లో కూడా చై ప్రమోషన్స్ వేగవంతం చేస్తున్నాడు. తాజాగా.. సోషల్ మీడియా సెన్సేషన్ నిహారిక ఎన్ఎంతో కలిసి చై ఒక వీడియో చేశాడు. నిహారిక గురించి సోషల్ మీడియా ఫాలో అయ్యేవారికి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కంటెంట్ క్రియేటర్ గా, ఇన్ఫ్లుయెన్సర్గా ఆమె ఎన్నో అవార్డులను అందుకుంది. ఇక మన తెలుగు హీరోలు.. శేష్, మహేష్ బాబుతో సహా.. ఆమెతో కలిసి వీడియోస్ చేశారు. ఇప్పుడు చై.. నిహారికతో కలిసి వీడియో చేశాడు. దూత సినిమా గురించి చై మాట్లాడుతూ ఉంటుంటే .. నిహారిక ప్రశ్నల మీద ప్రశ్నలు వేస్తూ ఉంటుంది. కొద్దిసేపు సైలెంట్ గా ఉండమని, దూత సినిమాలో తాను ఒక జర్నలిస్ట్గా చేస్తున్నానని, తన పేరు సాగర్ అని చెప్తుండగా.. ఇంకోసారి సాగర్ ఎవరు.. ? దూత అంటే ఏంటి అంటూ విసిగిస్తూ ఉంటుంది. ఇక దీంతో విసిగిపోయిన చై.. నీకు వినే ఓపిక లేదు.. అందుకే నీ లైఫ్లో ఎవరు లేరు అని అనగానే నిహారిక చిన్నబుచ్చు కుంటుంది. వెంటనే చై.. ఆమెకు సారీ చెప్పి .. మళ్లీ సిరీస్ గురించి చెప్తుంటాడు. ఇక చివరగా దూత 2 లో నిహారికకు క్యారెక్టర్ కూడా ఆఫర్ చేస్తాడు. అయినా కూడా నిహారిక డిస్టర్బ్ చేయడంతో చై అక్కడనుంచి కోపంగా వెళ్ళిపోతాడు. ఇక నిహారిక చివరిలో దూత 2 లో నేను ఉంటాను.. దూత.. డిసెంబర్ 1న వస్తుంది చూడండి అంటూ వీడియోను ఎండ్ చేస్తోంది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్గా మారింది. మరి ఈ సిరీస్తో చై ఎలాంటి విజయాన్ని అందుకుంటాడో చూడాలి.

# ఆ సినిమా చూసి చాలా మంది విడాకులు తీసుకున్నారు..



గోవాలో జరుగుతున్న ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియాలో పాల్గొన్న బాలీవుడ్ నటి రాణీ ముఖర్జీ షాకింగ్స్ కామెంట్స్ చేసారు.. తాను నటించిన కభీ అల్విద నా కహెనా మూవీ చూసిన తర్వాత ఎంతో మంది విడాకులు తీసుకున్నట్లు ఆమె తెలిపారు.ఈ సినిమా ను ప్రముఖ బాలీవుడ్ డైరెక్టర్ కమ్ ప్రొడ్యూసర్ అయిన కరణ్ జోహార్ తెరకెక్కించారు.ఈ సినిమా చూసిన తర్వాత ఎంతో మంది సంతోషంగా ఉండాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాణీ ముఖర్జీ చెప్పుకొచ్చారు.. కభీ అల్విద నా కహెనీ మూవీ రిలీజ్ అప్పుడు చాలా మంది థియేటర్లకు వెళ్లి ఈ సినిమా ను కాస్త అసౌకర్యంగానే చూశారు. ఈ సినిమాకు కరణ్కు వచ్చిన ఫీడ్బ్యాక్ కూడా ఇలాగే ఉంది. ఈ సినిమా ఎంతో మంది కళ్లు తెరిపించింది. సంతోషంగా ఉండాలని చాలా మంది విడాకులు తీసుకున్నారు. అని రాణీ ముఖర్జీ చెప్పింది.కభీ అల్విద నా కహెనా మూవీలో రాణీ ముఖర్జీతోపాటు షారుక్ ఖాన్, అభిషేక్ బచ్చన్ మరియు ప్రీతి జింటా నటించారు. ఇష్టం లేని కాపురం చేయలేక సినిమాలో ఈ రెండు జంటలు తమ భర్త లేదా భార్యను వదిలేసి మరొకరితో కలిసి జీవిస్తారు. ఆ విషయంలో ఈ సినిమా చాలా మంది కళ్లు తెరిపించిందని రాణీ ముఖర్జీ చెప్పడం గమనార్హం. ఈ సినిమాలో తన పాత్ర గురించి కూడా ఆమె ఆసక్తికరమైన విషయాలు తెలిపారు. ఇందులోని మాయ పాత్ర ఎంతో అందమైనది. ఆమె రిషీని మరో విధంగా ప్రేమిస్తుంది. షారుక్ ఖాన్ పోషించిన పాత్రలో ఆమె తాను ఎప్పుడూ కోరుకునే రొమాన్స్ను కూడా గుర్తిస్తుంది. ఓ మహిళకు సంబంధించి ఆమె ఏం కావాలనుకుంటుంది అన్నదానిపై మాట్లాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఓ భర్త కేవలం కొట్టకపోయినంత మాత్రాన అతడు బెడ్ పై బాగా ఉంటాడని లేదంటే మిమ్మల్ని ప్రేమిస్తున్నాడని కాదు. ఈ మగాడిని చూసి ఆకర్షితురాలివి అయ్యావా అని ఎవరూ ఓ మహిళను అడగరు అని రాణీ ముఖర్జీ చెప్పింది. ప్రస్తుతం ఆమె చేసిన కామెంట్స్ నెట్టింట బాగా వైరల్ అవుతున్నాయి. రాణీ ముఖర్జీ రీసెంట్ గా మిసెస్ ఛటర్జీ వెర్సెస్ నార్వే సినిమాలో నటించింది. నార్వేలో ఓ భారతీయ మహిళకు ఎదురైన చేదు అనుభవం ఆధారంగా ఆ సినిమా రూపొందింది.

## మనం సినిమా

manamcinema



# స్కిన్ టైట్ డ్రెస్‌లో నాగినీ భామ సొగసుల ప్రదర్శన..

బాలీవుడ్ ముద్దుగుమ్మ మౌని రాయ్ గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు.. హాట్ అందాలకు కేరాఫ్గా నిలిచిన ఈ అమ్మడు సోషల్ మీడియాలో హైపర్ యాక్టివ్గా ఉంటూ ఎప్పటికప్పుడు తన లేటెస్ట్ ఫోటోలను అభిమానులతో పంచుకుంటుంది.. ఎప్పుడు హాట్గా ఫోటోలను షేర్ చేస్తున్న ఈ అమ్మడు తాజాగా వెరైటీ డ్రెస్సులో సైడ్ యాంగిల్లో నడుము అందాలతో ఉన్న ఫొటోలను షేర్ చేసింది.. ఆ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.. నాగినితో బాగా ఫేమస్ అయిన ఈ బ్యూటీ. అందానికి.. నటనకు ముగ్దులైన ఆడియన్స్.. ఈ సీరియల్తో పాటు మరిన్ని సీరియల్స్లోనూ ఆమెను ఆదరించారు. ఇక మౌనీ కూడా తన మార్క్ నటనతో వారిని మెప్పించింది. బాలీవుడ్ లో పలు సినిమాల్లో కూడా నటించి మెప్పించింది బ్యూటీ. ఆడియెన్స్కు ఎంతో దగ్గరైంది.. హాట్ హాట్గా ఉండే మౌనీకి వరుసగా ఆఫర్లు రావడం స్టార్ట్ అయ్యింది. నెమ్మదిగా సినిమా ఆఫర్లనూ అందుకోవడం ప్రారంభించింది. కొన్ని హిందీ సినిమాల్లో మెరిసింది బ్యూటీ.. అటు సౌత్ సినిమాల్లో కూడా కనిపించింది. పాన్ ఇండియా మూవీగా వచ్చిన కేజీఎఫ్లోనూ ఈ ముద్దుగుమ్మ ఓ పాటలో కనిపించింది.. ఇటు ఫాలోయింగ్ కూడా పెంచు కోవడం కోసం ఆమె చేసే ప్రయత్నాలు అన్నీ ఇన్నీ కావు తాజాగా నాజుకు నడుము అందాలతో కిర్రాకు ఫోజులు ఇస్తోంది బ్యూటీ. అంతే కాదు.. కుర్రకారుకు చెమటలు పట్టేలలా ఆమె చేసే అందాల ప్రదర్శనకు.. ట్రెండీ అవుట్ ఫిట్లో మంటలు పుట్టించింది. బిగుతైన డ్రెస్లో పరువాల ప్రదర్శన చేసింది. సైడ్ యాంగిల్లో పరువాలను ప్రదర్శిస్తూ మతులు చెడగొట్టింది. సన్నని నడుము, ఎద అందాలతో మంత్రముగ్ధులను చేసింది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Nava Telangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godhavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar. 505001, Telangana. Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2017/73893. E-mail Id: editor@manamnews.com.